విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 25 సెప్టెంబరు 2025 8 పేజీలు

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

-నిరుద్యోగ భృతి అమలు చేయాలి

-ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు డిమాండ్

విశాలాంధ్ర-నరసరావుపేట : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గ్రూప్-1, 2 నోటిఫికేషన్ విడుదల చేయాలని, అలాగే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి 18 నెలలు దాటినా

-మిగతా 2 లో ...

నేటి అలంకారం కాత్యాయని దేవి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శరన్నవరాత్రి ఉత్సవాల్లో శుద్ధచవితినాడు శ్రీ అమ్మవారు శ్రీకాత్యాయనీదేవిగా దర్శనమిస్తారు. పూర్వం 'కత' అనే మహర్షికి దేవీ ఉపాసనవల్ల ఒక కుమారుడు కలిగాడు. చిన్నతనం నుండే తండ్రి నుంచి భక్తిని అలవరచుకున్న ఆ ఆపస్వికే 'కాత్యాయనుడు' అని పేరు ఇతను గొప్ప తపశ్శక్తి సంపన్నుడు. ఇతను దేవి భక్తుడు అవ్వడంతో దేవినే పుత్రికగా పొందదలచి గొప్పతపస్సు చేశాడు. దేవి ప్రసన్నురాలైంది. మహర్షికి పుత్రికగా జన్మనిచింది. కాత్యాయనుడి పుత్రిక కనుక ఆ తల్లి కాత్యాయనీదేవి అని పిలవబడింది. లోకకంటకులైన రాక్షసులను అంతమొందించుటకు ముక్కోటి దేవతలు. త్రిమూర్తులు కాత్యాయనీదేవి తగు శక్తిని ప్రసాదించి లోకకళ్యాణం కావించారు. కాత్యాయనీదేవి. భక్తుల పాలిట కల్పవల్లి. ఆ తల్లిని ఆరాధించడం వల్ల చతుర్విధ పురషార్థాలు సిద్ధిస్తాయి. రోగములు, శోకములు, భయాలు నశిస్తాయి. ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు భక్తుల ఇంట వర్ధిల్లుతాయి.

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు

కలెక్టర్ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మున్సిపల్, వైద్యారోగ్య శాఖ ఇతర అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందస్తు జాగ్రత్త చర్యలు పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, కమిషనర్ పులి శ్రీనివాస్‌తో

-మిగతా 2 లో ...

బీసీలకు స్వయం ఉపాధి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర-తాడేపల్లి : జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికనుగుణంగా బీసీ యువతకు కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించిన నేపథ్యంలో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను వివిధ బీసీ సంక్షేమ సంఘాల కార్పొరేషన్ చైర్మన్లు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ అన్ని రంగాల్లో వెనుబడి ఉన్న బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారన్నారు. ఆయన బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబు కూడా బీసీల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు

-మిగతా 2 లో ...

కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మల్లారపు నవీన్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : కృష్ణాజిల్లా నూతన సంయుక్త కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వంచే ఇటీ వల నియమితులైన మల్లారపు నవీన్ బుధవారం ఉద యం నగరంలోని కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ నవీన్‌కు

-మిగతా 2 లో ...

సీపీఐ జాతీయ మహాసభల్లో పార్టీ నేతలు

విశాలాంధ్ర-విజయవాడ: చండీగడ్‌లో నాలుగురోజులుగా జరుగుతున్న సీపీఐ 25వ జాతీయ మహాసభలు నూతన ఉత్తేజాన్ని నింపుతున్నాయని పార్టీ నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండా వద్ద సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందుల నాసర్‌జీ, సీనియర్ ఏఐవైఎఫ్ నాయకులు జాన్సన్, ఏఐఎస్ఎఫ్ నాయకులు జీవల రాజు తదితరులు ఉన్నారు.

వైభవంగా దసరా ఉత్సవాలు

అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు ... క్యూలైన్‌లో బారులు తీరిన భక్తజనం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ ఇంద్రకీలాద్రి పై అంగరంగా వైభవంగా దసరా ఉత్సవాలు జరుగుతున్నాయి. మూడు రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో ఉన్న కనకదుర్గమ్మను భక్తులు దర్శించుకున్నారు. తెల్లవారుజామున నుండే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. కెనాల్ రోడ్డు వద్ద ఉన్న వినాయకగుడి వద్ద నుంచి క్యూలైన్‌లో భక్తులు బారులు తీరారు. సెప్టెంబర్ 22వతేదీ నుంచి అక్టోబర్ 2వతేదీతో ముగియనున్నాయి. మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారి దర్శనానికి తరలివస్తున్నారు. ప్రముఖులు సైతం దుర్గమ్మ దర్శనం కోసం వస్తున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రి పై దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

ఇంతవరకు ఉద్యోగాల సంబంధించిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడం దారుణమని అన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను యుద్ధప్రాతిపదికన భర్తీ చేయాలని, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు భృతి తక్షణమే అందించాలని నిరుద్యోగులు అందరికీ వివిధ నోటిఫికేషన్లకు ఉచితంగా శిక్షణ అందించాలని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక, నాన్ టీచింగ్ పోస్ట్ భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలపై దశల వారీ పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు అంజిరెడ్డి, మరియబాబు, పొట్టిపోగు సైదారావు, దయాకర్, అవినాష్, హర్షవర్ధన్, దేవరకొండ గోపి, రాజు, కొయ్య శీను తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు స్వయం ఉపాధి

అమలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు కూడా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణ సత్ఫలితాలిచ్చిందన్నారు. మెగా డీఎస్సీలో 246 మంది బీసీ బిడ్డలు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంక్షేమ సంఘాల చైర్మన్లు అబద్ధయ్య, వీరంకి గురుమూర్తి, రోణంకి కృష్ణమూర్తి, ఆకాశపు స్వామి, వెంకటరమణప్ప, వెంకటలక్ష్మి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, దూండి రాకేశ్, కర్నం రాజశేఖర్ రెడ్డి, నల్లిబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు

కలిసి నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధులు నియంత్రణపై వైద్య ఆరోగ్య, మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ, డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులుగా నియమించిన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత గుంటూరులో డయేరియా కేసులు నమోదవుతున్న తొమ్మిది సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టితో ముందస్తు నివారణ చర్యలను అమలు చేయాలని తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకొని, అనారోగ్య లక్షణాలు ఉన్నవారిని వెంటనే వైద్య శిబిరాలకు తరలించి చికిత్స అందించాలన్నారు. అనారోగ్య లక్షణాలతో నడవలేని స్థితిలో ఉన్న వారిని వైద్య శిబిరాలకు తరలించేందుకు ప్రత్యేకంగా వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు సరఫరా చేసే తాగునీటిని మున్సిపల్ అధికారులు నిరంతరం పరీక్ష నిర్వహించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో సురక్షితమైన త్రాగునీటిని ట్యాంకుల ద్వారా సరఫరా చేయాలన్నారు. డయేరియా కేసులు నమోదైన ప్రాంతాల్లో పూర్తిస్థాయిలో పానీపూరి సెంటర్లను మూసి వేయించాలని, ఫుడ్ సేఫ్టీ అధికారులకు మున్సిపల్ అధికారులు అవసరం మేరకు సహకారం అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు అలసత్వం లేకుండా అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా వైద్య శాఖ అధికారి విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ రమణ యసస్వి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మల్లారపు నవీన్

జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, మార్కెఫెడ్ జిల్లా మేనేజర్ మురళి కిషోర్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శివరాంప్రసాద్, డిఎస్ఓ మోహన్ బాబు, బందరు ఆర్డీఓ స్వాతి, మార్కెటింగ్ ఏడి నిత్యానందం, అధికారులు, కలెక్టరేట్ ఏఓ రాధిక, పలువురు కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ నైజాంగేట్ సెంటర్‌లో దారుణం జరిగింది. మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారం జరిగింది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులో వచ్చింది. సేకరించిన వివరాల ప్రకారం గుర్తుతెలియని మతిస్థిమితం లేని మహిళ(40) నాలుగు రోజులుగా విజయవాడ నైజాంగేట్ సెంటర్ ప్రాంతంలో తిరుగుతుంది. ఈనెల 21వతేదీ అర్ధరాత్రి వర్షం కురుస్తున్న సమయంలో టిఫిన్ సెంటర్ వద్ద నిద్రించింది. ఆ ప్రాంతానికి చెందిన చంటీ అనే వ్యక్తి మతిస్థిమితం లేని మహిళపై అత్యాచారానికి పాల్పడ్డాడు. మరుసటి రోజు టిఫిన్ సెంటర్ నిర్వాహకుడు సీసీ కెమెరాలు పరిశీలించగా అందులో మహిళ పై అత్యాచారానికి పాల్పడుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. వెంటనే అతను పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ మహిళను సొరంగం వద్ద గుర్తించారు. వెంటనే ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

అమ్మవారి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో సాగాలి

అమ్మవారిని దర్శించుకోవడం దివ్యమైన అనుభూతి

వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటి

భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా శరన్నవరాత్రులలో మూడవ రోజు అయిన బుధవారం అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని భారత ఉపరాష్ట్రపతి శ్రీ సిపి రాధాకృష్ణన్ సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. ఉపరాష్ట్రపతి క్యూలైన్లలోని భక్తులకు అభివాదం చేస్తూ మహా మండపానికి చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతి దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి సన్నిధికి చేరుకొని అన్నపూర్ణ దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఈవో శీనా నాయక్ ఉపరాష్ట్రపతికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉపరాష్ట్రపతి మీడియాతో మాట్లాడుతూ.... అన్నపూర్ణాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకోవడం దివ్యానుభూతి అని చెప్పారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విజయవాడ ఒకటని చెప్పారు. రాష్ట్రం అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలియజేశారు.

బస్సులోంచి పడి మహిళలకు గాయాలు

విశాలాంధ్ర -కంచికచర్ల : తాను దిగాల్సిన బస్ స్టాప్ దాటిపోయిందని ఆత్రుతతో ఒక మహిళ బస్సులోంచి దూకడంతో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. కంచికచర్ల పోలీసులు అందించిన వివరాల మేరకు విజయవాడ నుంచి జగ్గయ్యపేట వెళ్లే ఆర్టీసీ బస్సులో బుధవారం జక్కులూరి ప్రియ అనే మహిళ కీసర వరకు టికెట్ తీసుకుని బయలుదేరింది. కీసర బస్ స్టాప్ లో 12 గంటల ప్రాంతంలో బస్ ఆగినప్పటికీ ఆమె దిగలేదు. బస్సు మరలా బయలుదేరిన తర్వాత గమనించిన ఆమె స్టాఫ్ దాటిపోయిందని కంగారుగా, బస్సు ఆగేలోపే బస్సులోంచి దూకేసింది. దీంతో ప్రియకు గాయాలు అయ్యాయి. హైవే అంబులెన్స్ లో ఆమెను హుటాహుటిన చికిత్స నిమిత్తం విజయవాడ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కంచికచర్ల పోలీసులు తెలిపారు.

నిరంతరం పర్యవేక్షణ

విశాలాంధ్ర-విజయవాడ: దసరా మహోత్సవాలకు ఏర్పాట్లు బాగున్నాయా...? మీకు ఏమైనా ఇబ్బంది ఉందా....? ఇలా భక్తులతో మాట్లాడుతూ సమస్యలు ఉంటే అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు ఇచ్చి పరిష్కరిస్తూ ముందుకు సాగుతు న్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్ని సందర్భాల్లో ప్రతి చోట చురుగ్గా కదులుతూ క్యూలైన్‌లో సైతం భక్తులతో కలసి అడుగులు వేస్తూ ఏర్పాట్లపై అభిప్రాయాలు తెలుసుకుంటు న్నారు. ప్రతిఒక్కరికి సంతృప్తికరంగా అమ్మను దర్శించుకునేలా దిశా నిర్దేశం చేస్తున్నారు. 11 రోజులపాటు కొనసాగే శరన్నవరాత్రి ఉత్సవాలలో భక్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను భక్తులు ప్రశంసిస్తున్నారు. ప్రధానంగా దర్శనం కోసం భక్తులు వేచి చూచే సమయం తగ్గించడం, దర్శనానంతరం, లడ్డు ప్రసాదాల విక్రయ కేంద్రాల వద్ద రద్దీని నివారించడం, 36 సెక్టార్లలో వందల మంది సిబ్బంది మధ్య సమన్వయం సాధించి మహోత్కృష్టమైన రాష్ట్ర పండుగను అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరూ ఏదాది పొడవునా గుర్తుంచుకునేలా నిర్వహించడమే లక్ష్యంగా కలెక్టర్ తీసుకుంటున్న చర్యలను ప్రతి భక్తుడు అభినందిస్తున్నారు.

14.850 కిలోల గంజాయి స్వాధీనం - ఇద్దరి అరెస్ట్

విశాలాంధ్ర, ఉయ్యూరు : కానూరులో రెండస్తుల భవనంలో దాచి ఉంచిన 14 కిలోల 950 గ్రాముల గంజాయిని బుధ వారం స్వాధీనం చేసుకుని, దీనికి సంబం ధించి ఇద్దరిని అరెస్ట్ చేసినట్టు ఉయ్యూరు సర్కిల్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ శేషగిరిరావు తెలిపారు. కానూరులో ఓభవనంపైన పెంట్ హౌస్లో గంజాయి దాచి ఉంచినట్టు సమాచారంతో దాడిచేసి రామమోహనావు, యలమంచిలి మురళీ కృష్ణ ప్రసాద్‌ను అరెస్టుచేసి గంజాయి స్వాధీన పరచుకుని కేసు నమోదుచేసి ఉయ్యూరు జూనియర్ సివిల్ జడ్జికోర్టులో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్టు తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

నూజివీడు మెయిన్ బ్రాంచి (00889), యస్ వాణి టవర్స్, హనుమాన్ జంక్షన్ రోడ్, నూజివీడు, ఏలూరు జిల్లా-521 201.

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

శ్రీమతి బోరపురెడ్డి కనక దుర్గ, భర్త: బి. అశోక్ కుమార్, డోర్ నెం.20యఫ్-16-57, వాటర్ ట్యాంక్ దగ్గర, చోడిదిబ్బ, ఏలూరు, ఏలూరు జిల్లా-534002.

హెచ్‌యల్ నెం: **41769964749**

మొత్తం బకాయి ది.28-04-2025 నాటికి బకాయి **రూ.60,34,751/-** (అక్షరాల అరవైలక్షల ముప్పైనాలుగువేల ఏడువందల యాభైఒక్క రూపాయలు మాత్రమే).

మేడమ్/సార్,

మీరు ఏలూరు జిల్లా నూజివీడు మెయిన్ బ్రాంచి నందు హోమ్ లోన్ ఫెసిలిటి సౌకర్యాన్ని పొందియున్నారు. దిగువ పేర్కొన్న ఆస్థిని నియమ నిబంధనల ప్రకారం తనఖాచేసి యున్నారు. మీరు బ్యాంకుకు బకాయి చెల్లించడంలో విఫలమైనారు మరియు సెక్షన్ 13(2) క్రింద 60 రోజులలోగా చెల్లింపులు చేయటంలో విఫలమైనందున సదరు తనఖా ఆస్థిని స్వాధీనం చేసుకొనియున్నారు.

మీరు చెల్లింపులు చేయడంలో విఫలమైనందున అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లోని ఆస్థిని స్వాధీనం చేసుకొనియున్నారు.

మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూలలోని ఆస్థిని విక్రయించుటకు మరియు ఖర్చులు, ఛార్జీలు మరియు బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకుకు హక్కు కలదు. దీని ప్రకారం అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్థిని విక్రయించటం కొరకు భావిస్తున్నారు.

ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించటం ద్వారా ఈ నోటీసు తేది నుంచి 30 రోజుల గడువు ముగిసిన తరువాత విక్రయం నిర్వహించబడునని తెలియజేయటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థుల వివరములు దిగువ పొందుపరచబడినవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామ పంచాయితి, ఆర్‌యస్ నెం.84/1, 84/3, సమీప డోర్ నెం.11-4బి, **పవన్ సాయి హోమ్స్**, ఫ్లాట్ నెం.టియఫ్-3, 3వ అంతస్థు, ప్లింత్ ఏరియా 1410 చ॥అడుగులు, కామన్ ఏరియా 352 చ॥అడుగులు, కారు పార్కింగ్ 140 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 895.4 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 64.0 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనము శ్రీమతి బోరపురెడ్డి కనక దుర్గ, భర్త: బి. అశోక్ కుమార్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.4206/2023, తేది:23-03-2023, పటమట జెయస్‌ఆర్‌ఒ, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా.

అపార్ట్‌మెంట్ హద్దులు: తూర్పు: నాగసాయి హోమ్స్ యొక్క ఆస్థి, దక్షిణం: పవన్‌సాయి హోమ్స్ యొక్క ఆస్థి, పడమర: రోడ్డు, ఉత్తరం: అన్నే టవర్స్ యొక్క ఆస్థి.

ఫ్లాట్ హద్దులు: తూర్పు: ఓపెన్‌టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి వరండా, లిఫ్ట్, ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది : 23-09-2025 అధీకృత అధికారి

ప్రదేశం: నూజివీడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

నూజివీడు మెయిన్ బ్రాంచి (00889), యస్ వాణి టవర్స్, హనుమాన్ జంక్షన్ రోడ్, నూజివీడు, ఏలూరు జిల్లా-521 201.

ముందస్తు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారము ఫైనాన్షియల్ అస్సెట్స్ యొక్క సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ ప్రకారం విక్రయానికి సంబంధించిన నోటీసు

శ్రీమతి కొల్లూరి లక్ష్మీ ప్రసన్న, భర్త: కెయస్‌పి. చక్రవర్తి

ఫ్లాట్ నెం.2ఎ1, సూర్య టవర్స్, ఏలూరు రోడ్, బకింగ్‌హామ్‌పేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా-520002, డోర్ నెం.10-34, రామానగరం, చల్లపల్లి మండలం, కృష్ణా జిల్లా-521131.

హెచ్‌యల్ నెం: **39761742904**

మొత్తం బకాయి ది.17-06-2025 నాటికి బకాయి **రూ.23,39,457/-** (అక్షరాల ఇరవైమూడులక్షల ముప్పైతొమ్మిదివేల నాలుగువందల యాభైఏడు రూపాయలు మాత్రమే).

మేడమ్/సార్,

మీరు ఏలూరు జిల్లా నూజివీడు మెయిన్ బ్రాంచి నందు హోమ్ లోన్ ఫెసిలిటి సౌకర్యాన్ని పొందియున్నారు. దిగువ పేర్కొన్న ఆస్థిని నియమ నిబంధనల ప్రకారం తనఖాచేసి యున్నారు. మీరు బ్యాంకుకు బకాయి చెల్లించడంలో విఫలమైనారు మరియు సెక్షన్ 13(2) క్రింద 60 రోజులలోగా చెల్లింపులు చేయటంలో విఫలమైనందున సదరు తనఖా ఆస్థిని స్వాధీనం చేసుకొనియున్నారు.

మీరు చెల్లింపులు చేయడంలో విఫలమైనందున అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లోని ఆస్థిని స్వాధీనం చేసుకొనియున్నారు.

మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూలలోని ఆస్థిని విక్రయించుటకు మరియు ఖర్చులు, ఛార్జీలు మరియు బకాయిలు రాబట్టుకొనుటకు బ్యాంకుకు హక్కు కలదు. దీని ప్రకారం అధీకృత అధికారి దిగువ షెడ్యూల్‌లో వివరించిన ఆస్థిని విక్రయించటం కొరకు భావిస్తున్నారు.

ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించటం ద్వారా ఈ నోటీసు తేది నుంచి 30 రోజుల గడువు ముగిసిన తరువాత విక్రయం నిర్వహించబడునని తెలియజేయటమైనది. విక్రయమునకు సంబంధించిన ఆస్థుల వివరములు దిగువ పొందుపరచబడినవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయితి, ఆర్‌యస్ నెం.99/3, ప్లాట్ నెం.7, డోర్ నెం.1-117/2ఎ, **సాయి ప్లాజా**, 2వ అంతస్థు, ప్లింత్ ఏరియా 525 చ॥అడుగులు, కామన్ ఏరియా 195 చ॥అడుగులతోపాటు మొత్తం విస్తీర్ణం 80 చ॥గ॥లలోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 26.66 చ॥గ॥లు శ్రీమతి కొల్లూరి లక్ష్మీ ప్రసన్న, భర్త: కెయస్‌పి. చక్రవర్తి గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.5850/2020, తేది:29-10-2020, విజయవాడ జెయస్‌ఆర్‌ఒ, యన్‌టిఆర్ జిల్లా.

స్థలం హద్దులు: తూర్పు: రుద్రరాజు లక్ష్మీ గారి ఆస్థి, దక్షిణం: మూలే విజయ దుర్గ గారి ఆస్తి, పడమర: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: 33 అడుగుల వెడల్పుగల రోడ్డు.

ఫ్లాట్ హద్దులు: తూర్పు: బాల్కాని & మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది : 23-09-2025 అధీకృత అధికారి

ప్రదేశం: నూజివీడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దసరాకు డీఏలు ఇవ్వండి : విద్యాసాగర్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్ర పురోభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పరిశ్రమలు, సాంకేతిక రంగాల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని, అయితే వారి సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ,దసరా కానుకగా కనీసం రెండు డి.ఎ.లను ఉద్యోగులకు ఇచ్చేలా స్పష్టమైన ప్రకటన చేయాలని ఏపీ ఎన్జీజివో జేఏసీ చైర్మన్ అలపర్తి విద్యాసాగర్ డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీ జిఓ హోమ్‌లో బుధవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉద్యోగులు అనేక విధాల నష్టపోయారని, ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వానికి ఏడాదిన్నర కాలం సహకరించినప్పటికీ సమస్యలు ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులకు రూ.27,000 కోట్ల బకాయిలు ఉంచిందన్నారు. ఈ సమావేశంలో ఏపీఎన్జీజీవో ప్రధాన కార్యదర్శి డి.వి రమణ, జేఏసీ సంఘాల నేతలు డి.వెంకటేశ్వర్లు (రాష్ట్ర పెన్షనర్ల సంఘం), రఘునాథరెడ్డి (ఎస్‌టియు), జి. హృదయరాజు (ఏపీటీఎఫ్1938), సిహెచ్.మంజుల (ఏపీటీఎఫ్ 257), బండి శ్రీనివాసరావు (ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్), ఎన్. చంద్రశేఖర్ (నాలుగవ తరగతి ఉద్యోగుల రాష్ట్ర సంఘం), యం. కృష్ణ ప్రసాద్, ఏపి.రిజిస్ట్రేషన్ స్టాంప్స్ డిపార్టుమెంటు ఎంప్లాయిస్ అసోసియేషన్, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ : మహిళ మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విజయవాడ -మచిలీపట్నం జాతీయ రహదారిపై మంటాడ వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో చిలకలపూడికి చెందిన వీరంకి నాగలక్ష్మి(42) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. చిలకలపూడి నుండి బులెట్‌పై వీరంకి నాగమల్లేశ్వర రావు, నాగలక్ష్మిలు విజయవాడ వైపు వెళ్తుండగా ఎక్స్‌ఎల్ నడుపుతున్న చోరగుడికి చెందిన అడపా వీర రాఘవయ్య మంటాడ వద్ద మలుపు తిరుగుతున్న నేపథ్యంలో బులెట్ ఢీ కోట్టడంతో బుల్లెట్‌పై వెనుక ఉన్న నాగలక్ష్మి కింద పడి రోడ్డు దెబ్బ తగలగా అక్కడిక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, గాయాలైన వారిని వైద్యశాలకు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మూడవరోజు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలిలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రులు సందర్భముగా బుధవారం రాజ్యలక్ష్మి అమ్మవారికి ధైర్యలక్ష్మి అలంకరణలో దర్శనం ఇచ్చారు. అమ్మవారికి కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో వికాస తరంగిని సభ్యులు లలిత విష్ణు సహస్ర నామ పారాయణము చేయడం జరిగినది. ఈ కార్యక్రమములలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిని నేల .సంధ్య, భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

చుండూరు- పెద్దవడ్లపూడి మధ్య కొత్త 3వ లైన్‌ను తనిఖీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీ నగర్) : విజయవాడ డివిజన్‌లో గుడూరు నుండి విజయవాడ వరకు 3వ లైన్ పనులు చివర దశకు చేరుకున్నాయి. బుధవారం పౌర విమానయాన మంత్రిత్వ శాఖకు చెందిన సౌత్ సెంట్రల్ సర్కిల్ రైల్వే సేఫ్టీ (సిఆర్ఎస్) కమిషనర్ మాధవి విజయవాడ డివిజన్‌లోని చూండూరు- పెద్దవడ్లపూడి మధ్య కొత్త 3వ లైన్‌ను విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీ లక్ష్యం కమీషన్ చేయడానికి సంసిద్ధతను అంచనా వేయడం, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడటం. రైల్వే ట్రాక్ భద్రత వివరణాత్మక అంచనా,సిఫార్సులు తుది ఆమోద ప్రక్రియకు మార్గనిర్దేశం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒకసారి ప్రారంభించిన తర్వాత ఈ లైన్ విజయవాడ డివిజన్ అంతటా మెరుగైన కనెక్టివిటీకి, కమబద్ధీకరించబడిన రైలు కార్యకలాపాలకు దోహదం చేస్తుంది.అమె వెంట డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మోహిత్ సోనాకియా,విజయవాడ డివిజన్ బ్రాంచ్ అధికారులు తనిఖీ అంతటా ఆమెతో పాటు ఉన్నారు.

ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణం

అధికార ప్రతిపక్ష నాయకులు అండదండలు

చక్రం తిప్పిన భూస్వామి

విశాలాంధ్ర ఎ కొండూరు : చేతినిండా డబ్బు దానికి తోడు అధికారం చేతిలో ఉంటే ఏది అయినా చేయొచ్చు అనే పదానికి కంభంపాడులోని జెడ్పీ పాఠశాల ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణమే నిదర్శనంగా చెప్పవచ్చు. కంభంపాడులోని జెడ్పీ పాఠశాల ఆర్ఎస్ నెంబర్ 200లో ఎ.1. 88 ఎకరాలు అలానే ఆర్ఎస్ నెంబర్ 201/1లో 2.88 ఎకరాలు మొత్తం 4.76 ఎకరాలు ఆటస్థలంగా గత ఎన్నో ఏళ్లుగా ఉంది. అయితే ఇటీవల ఓ భూస్వామి కొంత భూమిని కొనుగోలు చేయగా ఆ భూస్వామి తాను కొనుగోలు చేసిన భూమిలోకి దారి లేకపోవడంతో ఆట స్థలంలో గుండ రోడ్డు నిర్మాణానికి 2017లో అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో పూనుకోని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టగా అప్పటి ఎమ్మెల్యే కే రక్షణనిధి స్వయంగా తానే ఆట స్థలం వద్దకు వచ్చి రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకున్నారు. ఆ రోడ్డు ఊసు ఎత్తని భూస్వామి మరలా తన ప్రయత్నాలను ముమ్మరం చేసి మామిడి తోటకు సమీపంలో కొందరు గిరిజనులు నివసిస్తూ ఉండటంతో వారికి రోడ్డు సౌకర్యం అనే సాకుతో ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి అనుమతులు తేవడమే కాక ఉపాధి హామీ నిధులు రూ.25 లక్షలతో సుమారు 274 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కూడా మంజూరు చేయించినట్లు తెలుస్తుంది. ఆటస్థలం గుండా సిసి రోడ్డు నిర్మాణం చేయడంతో ఆ భూస్వామికి చెందిన భూమికి పదిరెట్లు మార్కెట్ ధర పెరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని ఆట స్థలంలో సీసీ రోడ్డు నిర్మిస్తే విద్యార్థులు ఆడుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటారని విజ్ఞప్తి చేస్తున్నారు.

విలువైన ఆట స్థలాన్ని పాడు చేస్తే ఊరుకోం

కంభంపాడు జిల్లా పరిషత్ పాఠశాల ఆట స్థలంలో నిర్మాణం చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణాన్ని వెంటనే అధికారులు నిలిపివేయాలని, లేని పక్షంలో తాము ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని మేకల డేవిడ్ హెచ్చరించారు. అలానే ఒక భూస్వామికి రోడ్డు నిర్మాణం కొరకే అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు జిల్లా పరిషత్ అనుమతులు తీసుకువచ్చి హడావుడిగా రోడ్డు నిర్మాణం చేపట్టడం ఏంటని ఆయన అధికార ప్రతిపక్ష నేతలను ప్రశ్నించారు.

మేకల డేవిడ్, కౌలు రైతు సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

కార్మికులపై కాంట్రాక్టర్ల పని ఒత్తిడి తగ్గించాలి

సూపరింటెండెంట్ కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక జిజిహెచ్ సూపరింటెండెంట్ డి ఆశాలతను బుధవారం సీపీఐ నాయకులు కలిశారు. జిజిహెచ్‌లో పనిచేస్తున్న దుర్గా పై సంబంధిత కాంట్రాక్టర్లు పని ఒత్తిడి పెట్టడంతో ఆమె మానసికమైన ఆందోళన చెంది ఆస్పత్రిలో చేరిందని, పలు విషయాలపై సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు ఆమె దృష్టికి తీసుకు వెళ్లారు. సూపరింటెండెంట్ ఆశాలత మాట్లాడుతూ బదిలిస్తూ విషయంపై సమగ్ర దర్యాప్తు చేస్తానని, ఏమైన సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఓ చైతన్యకుమార్, నాయకురాలు దేవభక్తుని నిర్మల, మహిళా సమాఖ్య నాయకురాలు ఓ రత్నకుమారి, దుర్గ తదితరులు ఉన్నారు.

ప్రజల పక్షాన నిలబడేది కాంగ్రెస్సే : సొంరి

విశాలాంధ్ర-పెడన : ప్రజల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీ యేనని పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శొంఠి. నాగరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శొంఠి.నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెందూరు గ్రామంలో మంచినీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కూటమి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం పై ఆయన తీవ్రంగా ఖండించారు. పెందూరు గ్రామంలో జనసేన పార్టీకి ఎక్కువ మంది నాయకులు ఉన్న , కూటమి ప్రభుత్వంలో భాగమైన జనసేన ఓటుతో ఈ కుటుంబ ప్రభుత్వాన్ని గెలిపించిన తర్వాత కూడా ఆ గ్రామానికి కనీసం మంచినీరు సరఫరా చేయలేకపోవడం ఘోర వైఫల్యం అని ఎద్దేవా చేశారు. రాబోయే పది రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చూపకపోతే, పెందూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంలో, బహిరంగ నిరసన, ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ గ్రామానికి తక్షణం ట్యాంకర్లు పైప్ లైన్ మరమ్మత్తులు, శాశ్వత నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం పోరాడ టంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనక్కి తగ్గదని నాగరాజు అన్నారు.

CHANGE OF NAME & SURNAME

I, **NIREEKSHANA TADIVALASA** (old name),W/o.Edukondalu Tadivalasa, residint at D.No.6/93/2,Prasad Nagar,Kothapet, Vetapalem, Bapatla, A P – 523157, I have changed my name as **NIREEKSHANA KUMARI POMBA** (new name), W/o Edukondalu Tadivalasa, Hereafter my name is known as **NIREEKSHANA KUMARI POMBA** (new name), W/o Edukondalu Tadivalasa.

చిన్నపాటి పనులకే రాకపోకలకు అంతరాయం..!

కమిషనర్ ఆదేశాలు బేకాతర్

ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఇంజనీరింగ్ అధికారులు

తీవ్ర ఇబ్బందులు పడుతున్న నందమూరి నగర్ ప్రజలు

ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానికులు వేడుకోలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ పరిదిలో ఎక్కడ అభివృద్ధిపనులు కాని ఇతర పనులు కాని నిర్వహించే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగజేయకుండా పనులు నిర్వహించాలని ప్రతి రోజు కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర అధికారులను ఆదేశిస్తూనే ఉన్నారు. కాని కొందరు ఇంజనీరింగ్ అధికారులు కమిషనర్ ఆదేశాలను బేఖాతర్ అంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయటం గమన్వర్హం. నగరపాలక సంస్థలోనే కొందరు అధికారులు కమిషనర్ ఆదేశాలనే లెక్క చేయని పరిస్థితి నెలకొంటే సామాన్యులు ఆయా సమస్యలపై ఎలా స్పందిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తమ ఏరియాల్లో కాంట్రాక్టర్లు నిర్వహించే పనుల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారా? లేక పనులు సక్రమంగా నిర్వహిస్తున్నా? అనే పరిశీలిన చేయాల్సిన ఇంజనీరింగ్ అధికారులు ఫిర్యాదు చేసినా పట్టకపోవటం కమిషనర్ ఆదేశాలపై ఇంత నిర్లక్ష్యమా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మట్టి, వ్యర్థాలతో పలు రోడ్లులో రాకపోకలు బంద్

సర్కిల్-2 పరిదిలోని 58వ డివిజన్ నందమూరినగర్‌లో కొన్ని నెలలుగా కొత్తగా వాటర్ పైప్‌లైన్లు నిర్మాణం జరుగుతుంది. డివిజన్‌లోని వైవీరావ్ ఎస్టేట్‌లో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి పైప్‌లైన్లు వేస్తున్నారు. అంతవరకు బాగానే ఉంది. కనీసం టూవీలర్ వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా మూడు రోజుల నుంచి రోడ్లుపై మట్టి, సామాగ్రి ఉంచి రాకపోకలకు తీవ్ర విఘాతం కల్పిస్తున్నట్లు చెబుతున్నారు. అర్ధరాత్రి సమయంలో ఆయా రోడ్లులో నివాసం ఉండే వారికి ఏదైనా అత్యవసర చికిత్స అవసరమైతే అంబులెన్సు వచ్చే అవకాశం లేదని ప్రాణాలు గాలిలో కలిసి పోవవాల్సిందేనా అని స్థానికులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కమిషనర్ తక్షణం స్పందించి ఇక్కడ పలు రోడ్లులో రాకపోకలకు అడ్డంగా ఉన్నవాటిని తలొగించి ఎలాంటి ప్రమాద నష్టం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.26-09-2025 శుక్రవారం ఉ॥11 గం॥లకు గవర్నరుపేట బ్రాంచ్ నందు 51.79 గ్రాములు, ప్రకాష్‌నగర్ బ్రాంచి నందు 134.79 గ్రాములు, రామవరప్పాడు బ్రాంచి నందు 103.55 గ్రాములు, సత్యనారాయణ పురం బ్రాంచి నందు 76.94గ్రాములు, మంగళగిరి బ్రాంచి నందు 110.37 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా హెడ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయి నందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపండం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై నిబంధనల కొరకు దయచేసి మా హెడ్ ఆఫీసు నందు సంప్రదించగలరు.

H.O.అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 59-2-1/2, మొదటి అంతస్తు, అమ్మ ఫంక్షన్ హాల్, అశోక్‌నగర్, విజయవాడ
సెల్: 88851 22377

3వ రోజు అమ్మవారి అలంకారాలు

శ్రీ అన్నపూర్ణదేవి అలంకారంలో, చిన శివాలయంలో అన్నపూర్ణదేవి అలంకారంలో, వేణుగోపాలస్వామి దేవస్థానంలో రాజ్యలక్ష్మీదేవిగా, శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీధైర్యలక్ష్మీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర-గుడివాడ : విజయ దశమిని పురస్కరించుకుని దేవి శరన్నవ రాత్రి మహోత్సవాల 3వ రోజు బుధవారం అమ్మ వారి ఆలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి.

శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో...

బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో జరుగు తున్న శ్రీ దేవి శరన్నవరాత్ర మహోత్సవాలల్లో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీఅన్నపూర్ణదేవి అవతారంలో దర్శినమిచ్చారు. ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్న, కమిటీ సభ్యులు, కార్యనిర్వహాణాధికారి గోపాలరావుల నేతృత్వంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

శ్రీగౌరీశంకరస్వామి దేవస్థానంలో...

గౌరీశంకరపురంలోని శ్రీ గౌరీశంకర స్వామి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవములలో భాగంగా బుధవారం శ్రీఅన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానము కమిటి చైర్మన్ నెరుసు బోసు, ఇఓ కందుల వెణుగోపాలరావు, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో...

గుడివాడలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానములో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవలల్లో భాగంగా రాజ్యలక్ష్మి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి చైర్మన్ అంగడాల సతీష్, కమిటి సభ్యులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానములో...

శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో శ్రీ దేవి శరన్నవరాత్ర మహెూత్సవలల్లో భాగంగా ధైర్యలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మ వార్కి విశేషపూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు లింగం చిట్టిబాబు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కెవి గోపాలరావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ తగ్గించాలి : కమిషనర్ లోవరాజు

విశాలాంధ్ర-నందిగామ:- సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాలను ప్రజలు స్వచ్ఛందంగా నిలిపి వేసే విధంగా చూడాలని అధికారులను మున్సిపల్ కమిషనర్ లోవరాజు ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం స్వచ్ఛత ఈ సేవలో భాగంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు క్లీన్ టార్గెట్ యూనిట్స్ ప్రోగ్రాంలో భాగంగా నందిగామ పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాలను గార్బేజ్ ప్రదేశాలను గుర్తించడం వాటిని స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల అనుసారం మున్సిపల్ చైర్ పర్సన్ మండల కృష్ణకుమారి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ లోవరాజు దగ్గరుండి నిర్వహిస్తున్నారు. క్లీనింగ్ చేసిన ప్రాంతాలలో మొక్కలు నాటడం ప్రతిరోజు శుభ్రంగా చూసుకోవడం సదరు ప్రదేశాలలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వ్యర్థాలను పడవేయకుండా చూసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కూటమి నేతలు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పమిడిముక్కల: పేదరిక నిర్మూలనకు పి4ని కి మార్గదర్శితో ఎంపిక చేసిన పేద బంగారు కుటుంబాలను తీర్చిదిద్దటమే లక్ష్యమని ఎంపిడిఓ సీతారామరాజు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మార్గదర్శి, బంగారు కుటుంబాలు జీరో పోవర్టి పి4 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి4 యాప్ బంగారు కుటుంబాల వెరిఫికేషన్ మార్పులు చేర్పులు ఎంపిక మార్గదర్శికుల ఎంపిక వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా బాలా త్రిపుర సుందరి

విశాలాంధ్ర-కూచిపూడి : దసరా నవరాత్రి వేడుకలలో భాగంగా కూచిపూడి లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అలంకారాలు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. మూడవ రోజైన బుధవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవిగాభక్తులకు దర్శనమిచ్చి ఆశీస్సులు అందించారు ఈ సందర్భంగా నవ (బాల) కుమారి పూజలు, సువాసినిపూజలు, నవావరణ పూజ శ్రీ చక్రార్చన ,సహస్రనామ కుంకుమార్చనలు శ్రీ లలిత పరమేశ్వరి సువాసిని పూజలు శాశ్వత ఉభయ దాతలు తోపాటు ఉభయ దాతలు నిర్వహించారు.

వీధివిక్రయదారులకు లోక కళ్యాణమేళ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్, అజిత్‌సింగ్ నగర్, రామకృష్ణాపురంలో ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకం క్రింద వీధి విక్రయదారుల సంక్షేమానికి లోక కల్యాణమేళ నిర్వహించటం జరుగుతుందని వీఎంసీ కమిషనర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారులకు పియం స్వానిధి పథకం క్రింద రుణాలు అందజేసేందుకు దరఖాస్తులు స్వీకరించుటంతో పాటు రుణాలు మంజూరు చేయుటం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న అవగాహన సదస్సును వీధి విక్రయదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నిడుమోలులో రోగులకు పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం నిడుమోలు పీ.హెచ్.సి.లో బుధవారం స్వస్థ్ నారిస్వశక్తి పరివార్ అభియాన్ శిబిరం ద్వారా 104 రోగులకు మంది వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా సూచనలతో స్వస్థ్ నారీసశక్తి పరివార్ అభియాన్ వైద్యశిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్, మొవ్వ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు ప్రారంభించారు. ప్రభుత్వ వైద్య అధికారులు డాక్టర్ కే విజయ్ కుమార్, డాక్టర్ ఏ సాయికిరణ్, ఆయుష్ వైద్యాధికారిణిడాక్టర్ ఎం భాగ్యలక్ష్మి (కాజ) రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాజేంద్రప్రసాద్, మండలం టిడిపి మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ సామ్రాజ్యలక్ష్మి,మొవ్వ వేణుగోపాలస్వామి, పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి దేవాలయానికి కూరగాయల విరాళం

విశాలాంధ్ర, విస్సన్నపేట : ఏలూరు జిల్లా ద్వారకా తిరుమలలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి విస్సన్నపేట భక్తులు కూరగాయలను విరాళంగా పంపారు. దేవాలయంలో భక్తులకు నిర్వహిస్తున్న నిత్యాన్న పథకంలో ఈ కూరగాయలను వినియోగిస్తారని వారు పేర్కొన్నారు. స్థానిక కాకతీయ కమ్మసేవాసమితి కల్యాణమండపం వద్ద చేపట్టిన ఈ విరాళాల కార్యక్రమంలో మొత్తం నాలుగు టన్నుల వివిధ రకాలైన కూరగాయలు సేకరించామన్నారు. ఈ వాహనాన్ని గ్రామ ప్రముఖులు కె.ఎస్.చక్రవర్తి, చలసాని వెంకటేశ్వరరావు, మొవ్వ పండుబాబు, మందలపు బుజ్జిబాబు తదితరులు తరలించారు.

అన్నపూర్ణాదేవిగా అలరిస్తున్న అమ్మవారు

విశాలాంధ్ర, విస్సన్నపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పలు గ్రామాల్లో అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించి, భక్తులు పూజలు నిర్వహించారు. స్థానిక చంద్రశేఖరస్వామి దేవాలయం, కనకదుర్గ దేవాలయం, పుట్రేల మారెమ్మ దేవాలయంతోపాటు పలు గ్రామకూడళ్లలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులు విశేష పూజలు నిర్వహించారు.

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ దినోత్సవం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం లో లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పి. లక్ష్మీ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ స్థాపన ప్రతి ఒక్కరి బాధ్యత అని, విద్యార్థి దశ నుండే సేవా భావం కలిగి ఉండాలని ముఖ్యంగా బాలికలు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి సేవాభావం తోడ్పడుతుందన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రోగ్రాం అధికారి లంకిశెట్టి హరినాథ్ బాబు మాట్లాడుతూ ఇటువంటి అవగాహన ర్యాలీలు నిర్వహించడం, ప్రజల్లో చైతన్యం తీసుకొని రావడానికి ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మమత, హిరణ్మయి, పార్వతి, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో 'మీకోసం'

విశాలాంధ్ర-మచిలీపట్నం : నగర పరిధిలో, తాగునీటి సమస్యలు, పరిసరాల అపరిశుభ్రత, కాలువలు శుభ్రం చేయక పోవటం, వీధి దీపాలు వెలుగక పోయినా, రోడ్డు మీద ఆక్రమణల సమస్య మొదలైన నగరపాలక సంస్థకు చెందిన సమస్యలు ఎదురైనప్పుడు మచిలీపట్నం నగరపాలక సంస్థ 'మీ కోసం' విభాగానికి చెందిన 9849907989కు ఫోన్ చేసి తెలపాలని నగర కమిషనర్ సిహెచ్ వివి ఎస్ రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి సాయంత్రం 8.00 గంటల వరకు ఫోన్ ద్వారా గానీ, నగరపాలక సంస్థ 'మీ కోసం' విభాగానికి వినతి పత్రం ఇవ్వడం ద్వారా తెలపాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అన్ని రోజులు పనిచేస్తుందని అన్నారు.

దర్శనానికి వెళ్లే దారిలో వాటర్ పాయింట్లు దగ్గరగా ఉండాలి

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అమ్మవారి దర్శనానికి వెళ్లేదారిలో వాటర్ పాయింట్లు దూరంగా ఉండకుండా దగ్గరగా అతి చేరువలో ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. కమిషనర్ బుధవారం భవాని ఘాట్, పున్నమిఘాట్, కృష్ణవేణి ఘాట్, రథం సెంటర్, కేటీ రోడ్, మిల్క్ ప్రాజెక్టు, సివిఆర్ ఫ్లై ఓవర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రుల ఉత్సవ వేడుకల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే యాత్రికులకు కోసం ఏర్పాటు చేసిన వాటర్ పాయింట్లు వారికి దాహం వేసేలోపు వారి దాహం తీర్చేవిగా ఉండాలన్నారు. ఈ పర్యటనలో వీఎంసీ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ '2047'పై సదస్సు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ వి ఎస్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ మరియుపీజీకళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ ఎం సుందర రావు పర్యవేక్షణలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ బి శివ నాగేశ్వరరావు అధ్యక్షతన వికసిత్ భారత్ 2047 అనే అంశంపై సదస్సు బుధవారం నిర్వహించారు. కళాశాల పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డాక్టర్ ఎం సుందర రావు మాట్లాడుతూ భారతదేశం తన వృద్ధి పథంలో దూసుకుపోయే కీలకమైన దశలో నిలుస్తున్న సమయంలో, ఈ సామర్థ్యాన్ని సాకారం చేసుకోవడానికి భారతదేశ గమ్యస్థానంపై అపారమైన అంకితభావం, నమ్మకం, దృఢమైన నాయకత్వం అవసరమని గ్రహించడం ముఖ్యమన్నారు. కళాశాల అధ్యాపకులు కెప్టెన్ ఆర్ వెంకయ్య విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

పి-4 అమలులో సచివాలయం సిబ్బంది పాత్ర

విశాలాంధ్ర, కూచిపూడి : గ్రామాలలో పి-4అమలు చేయటంలో సచివాలయ సిబ్బంది పాత్రతోపాటువారు నిర్వహించాల్సిన విధివిధానాలపై శిక్షణా శిబిరం బుధవారం మొవ్వ ఎంపీడీవో కార్యాలయంలోనిర్వహించారుబంగారు కుటుంబాల గుర్తింపు, మార్గదర్శి కుటుంబాల తో అనుసంధానం. పై అవగాహన, క్షేత్ర స్థాయిలో సమర్థ వంతంగా నిర్వహించు విధానం పై ఎంపీడీవోదయాలసుహాసిని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎంఎస్ కే పరమాత్మ, విజన్ స్టాఫ్ కైలా జస్వంత్, మాష్టర్ ట్రైనర్ లు సోమయాజుల శ్రీరామ ఆంజనేయులు ,పి ఉమామహేశ్వరరావు లు పాల్గొని సహచర సిబ్బందికి అవగాహన కల్పించారు.

ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలే... న్యాయస్థానాలు కాదు

విశాలాంధ్ర-తుళ్లూరు : ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది ప్రజలేనని, న్యాయస్థానాలు కాదని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వ్యాఖ్యానించారు. ఎంత మంది ఎమ్మెల్యేలతో ప్రతిపక్ష హోదా వస్తుందో తెలియకుండానే జగన్ ముఖ్యమంత్రి అయ్యాడని ఆయన ఎద్దేవాచేశారు. తాము గతంలో 23 మంది సభ్యులతో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ నలుగురిని లాక్కున్నా ధైర్యంగా అసెంబ్లీలో ప్రజల తరపున పోరాడినట్టు గుర్తుచేశారు. జగన్ విధ్వంస రాజకీయాలతో అమరావతి అభివృద్ధి పనులు ఐదేళ్ల ఆలస్యమయ్యాయని విమర్శించారు. సీఆర్డీఏ ప్రధాన కార్యాలయ భవనంలో జరుగుతున్న విద్యుత్ పనులను మంత్రి బుధవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. దసరా నాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా భవన ప్రారంభోత్సవం జరగనుండటంతో అక్టోబర్ 2వ తేదీకి ముందు పూర్తి స్థాయిలో ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, సీఆర్డీఏతో సమన్వయం చేసుకుని పనులు వేగవంతం చేయాలని సూచించారు. రైతులు సీఎం చంద్రబాబుపై నమ్మకంతో 33 వేల ఎకరాలు ఇచ్చినా, జగన్ ఐదేళ్ల పాటు విధ్వంసం సృష్టించి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి బాధ్యతాయుతంగా అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతోందని తెలిపారు. రాష్ట్రంలో సోలార్ ప్యానెల్స్, విండ్ టర్బైన్ల తయారీ కూడా చేపట్టామని, పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.

చిమట శంకరయ్యకు సీపీఐ నాయకులు నివాళులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం చిన్న కాకాని గ్రామంలో బుధవారం సీపీఐ సీనియర్ నాయకులు చిమట శంకరయ్య దశదినకర్మకు హాజరైన సీపీఐ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో సీపీఐనాయకుల గెలుపు కోసం ఎంతో కృషి చేశారన్నారు. పంచాయతీ సర్పంచులను గెలిపించడంలో తాను కీలకంగా వ్యవహరించేవాడని గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయకార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, చిన్ని సత్యనారాయణ, బొర్రా మల్లికార్జునరావు, కె.నాగేశ్వరరావు, జె.శంకరరావు, పి.మరియదాసు, గ్రామ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

15 రోజుల్లో ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని రజక ట్యాంక్, నాగుల చెరువు, పెద్దన్న చెరువు, ఊర చెరువు, మాలపల్లి చెరువు, తుంగభద్ర కెనాల్, శ్రీ రంగపురం కాలువ పరిధిలో చెరువులను ఆక్రమించి కట్టడాలు నిర్మించిన వారు 15 రోజుల్లోపు తొలగింపు చేయాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చట్టం-1965 నందలి సెక్షన్ 361(1) కింద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని మంచి కలపూడి గ్రామంలో సీపీఐ మాజీ జాతీయ కార్యదర్శి, దేశవ్యాప్తంగా విప్లవోద్యమంలో తన కృషి ద్వారా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశిన సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు, సీపీఐ నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన నేతలు సుధాకర్ రెడ్డి జీవితం త్యాగమేనని, ఆయన నిరాడంబరత, కష్టసుఖాలు లెక్కచేయకుండా పార్టీ కోసం, ప్రజల హక్కుల సాధన కోసం కృషి చేసిన తీరు అందరికీ ఆదర్శమని గుర్తుచేశారు. ప్రస్తుతం ఉన్న సామాజిక, రాజకీయ పరిస్థితుల్లో ఆయన చూపిన మార్గం మరింత ప్రాముఖ్యత సంతరించుకుందని, యువ కమ్యూనిస్టులు ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే సామాన్య ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడాలి. అదే సుధాకర్‌రెడ్డి చూపిన దారి ఆయన విలువలు, సిద్ధాంతాలు ప్రతి కమ్యూనిస్టు కదలికకు దిక్సూచి" అని పేర్కొన్నారు. సుధాకర్ రెడ్డి ఫోటోకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో పాల్గొన్న వారంతా ఆయన కృషిని స్మరించుకుంటూ, ఆయన కలల సాధనలో తాము కూడా భాగస్వాములవుతామని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల సీపీఐ కార్యదర్శి షేక్ కరిముల్లా, సీపీఐ మండల సహాయ కార్యదర్శి యార్లగడ్డ శివయ్య, మంచికలపూడి సీపీఐ గ్రామ కార్యదర్శి ఏమినేని బసవయ్య, యార్లగడ్డ పాములు యార్లగడ్డ శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఏఎన్‌యూ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు జిల్లా కార్యదర్శి బందారపు యశ్వంత్ రఘువీర్, జిల్లా సహాయ కార్యదర్శి అమర్నాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యూనివర్సిటీ కమిటీ ఇంచార్జ్ నాసరయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ 1936లో స్థాపించబడి దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న తొలి విద్యార్థి సంఘమని, అప్పటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎన్నో పోరాటాలు చేసిన ఘనత కలిగిందని పేర్కొన్నారు. నూతన ఏఎన్‌యూ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా ఎర్రగుంట్ల అఖిల్, అధ్యక్షుడిగా పందిళ్ల కృష్ణ ఆంజనేయులు ఎన్నికయ్యారు. మహిళా కన్వీనర్‌గా పూర్ణ, ఉపాధ్యక్షులుగా గణేష్, జాన్ సైదా, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, ప్రసాద్, కోశాధికారిగా వెంకటేష్ నాయక్ బాధ్యతలు చేపట్టారు. మొత్తం తొమ్మిది మంది నాయకులు, 20 మంది సభ్యులతో కొత్త కమిటీ ఏర్పడింది.

తేట తెలుగులో బైబిల్‌ని పద్యం చేసిన జాషువా

జన చైతన్య వేదిక అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తేట తెలుగులో బైబిల్‌ని క్రీస్తు చరిత్రగా పద్యం చేసిన మహాకవి గుర్రం జాషువా అని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అన్నారు. గుర్రం జాషువా 130వ జయంతి వారోత్సవాలు సందర్భంగా నగరంపాలెంలోని జాషువా విగ్రహం వద్ద గుర్రం జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో 'క్రీస్తు చరిత్ర కండకావ్యం' పై సభ జరిగింది. ఈ సభకు గుంటూరు ఏపీపీ శుద్దపల్లి సుకుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవ మతస్తులు చదివే మత గ్రంథమైన బైబిల్‌ని జన రంజకంగా పద్య ప్రక్రియ ద్వారా తెలుగు సాహిత్యలోకానికి అద్భుతంగా పరిచయం చేసిన మహాకవి జాషువా అని కొనియాడారు. జాషువా సమాజంలోని అసమానతల పై ఆవేదనతో సృజించిన సాహిత్యం సమాజ మార్పుకు ఎంతో దోహదం చేసిందని సంతృప్తిని వ్యక్తం చేశారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ క్రైస్తవుడై ఉండి, హిందూ మత సంబంధ రచనలు చేస్తున్నాడని, క్రైస్తవ మతాధిపతులు ఆయన్ను వెలి వేసినా ఆయన రచించిన క్రీస్తు చరిత్రకు కేంద్ర ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ఇచ్చిందని గుర్తు చేశారు. ఏపీపీ శుద్దపల్లి సుకుమార్ ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేగల సీతారామయ్య, మాదిగ జన సేవా సమితి రాష్ట్ర నాయకులు అత్తోట జోసఫ్ కుమార్,వరగాని సత్యరాజు, సముద్రాల చిన్న కోటేశ్వరరావు, రాజారావు సంకూరి, హైకోర్టు న్యాయవాది వేముల ప్రసాదులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువులు నిషేధం

విశాలాంధ్ర-నూజెండ్ల : స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా బుధవారం గుర్రపు నాయుడుపాలెం, ముక్కెళ్ళపాడు గ్రామాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరు ఉమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రజలు ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగులు వంటివి వాడాలని, తినే ఆహార పదార్థాలు కూడా ప్లాస్టిక్ వస్తువులలో నిల్వఉంచుకూడదని తెలియజేశారు. అనంతరం రోడ్ల ప్రక్కనగల చెత్త దిబ్బలు తొలగించి ఆ ప్రదేశాలలో చెట్లు నాటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగూర్ లాలు, మల్లికార్జునరావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

విశాలాంధ్ర-పొన్నూరు: మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మౌజన్‌లకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వేతనాలు అందించాలని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా నియోజకవర్గ కన్వీనర్ మహమ్మద్ ఖాసీం అన్నారు. బుధవారం పొన్నూరు పట్టణంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గౌరవ వేతనాలు వేసి ఆరు నెలలు దాటిందని పేర్కొన్నారు. సమయానికి వేతనాలు అందక ఇమామ్, మౌజన్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే వేతనాలు విడుదల చేయాలని ఆయన కోరారు.

ఆయుర్వేద చికిత్సపై అవగాహన పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరువైద్యం : ఫార్మసీ విద్యార్థులు ఆయుర్వేద చికిత్సపై అవగాహన పెంపొందించుకోవాలని శ్రీ సాయి ఆయుర్వేద వైద్యశాల అధినేత డాక్టర్ సీహెచ్.వి.ఎస్‌కోటేశ్వరరావు పేర్కొన్నారు. అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మా కాగ్నసీ విభాగం వారు 10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి నాగభూషణం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ఛైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయుర్వేద దైవం అయిన ధన్వంతరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఫార్మా కాగ్నసి విభాగాధిపతి డాక్టర్ నీరజ కామాక్షి ఆయుర్వేద దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యఅతిథి సీహెచ్.వి.ఎస్ కోటేశ్వర రావు మాట్లాడుతూ ఆయుర్వేదంలో మెడికల్ సమస్యలకే కాకుండా వెరికోస్ వెయిన్స్, ఫైల్స్, ఫిస్టులా వంటి సర్జికల్ సమస్యలను కూడా నయం చేయవచ్చు న్నారు. కార్యక్రమంలో ఫార్మా కాగ్నసి అధ్యాపకులు ఎస్. సరళ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి. సీతారామయ్య, ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ ఎ. ప్రత్యూష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - తుళ్లూరు : అమరావతి రాజధాని ప్రాంతంలోని తుళ్లూరు మండలం దొండపాడు గ్రామంలో దసరా నవరాత్రుల సందర్భంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం టీడీపీ యూత్ ఆధ్వర్యంలో అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున హాజరై దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్నారు.

నిడుబ్రోలు సొసైటీ ఛైర్మన్‌గా నల్లమోతు నియామకం

విశాలాంధ్ర-పొన్నూరు : నిడుబ్రోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ సంఘం నిడుబ్రోలు నూతన కమిటీకి ఛైర్మన్‌గా నల్లమోతు రాధాకృష్ణ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు సొసైటీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్‌ఖాన్, టీడీపీ పట్టణ అధ్యక్షులు అహ్మద్ ఖాన్, నిడుబ్రోలు అధ్యక్షులు సుధీర్, టీడీపీ సీనియర్ నాయకులు సయ్యద్ బాజీల, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాజి సాహెబ్, ఆరే ప్రసాద్, టీడీపీ యువ నాయకులు ఫైజుల్లా ఖాన్(పండు) రియాజ్ పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లతో ప్రజలను మోసం చేశారు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అక్రమ లే అవుట్లను కాగితాలకే పరిమితం చేసిన గత పాలకులు చిలకలూరిపేట నియోజకవర్గాన్ని అభివృద్ధికి దూరం చేశారని, నిబంధనల ప్రకారం వేయకుండా ఊరికే కాగితాల్లో గీతలు గీసి, అయినకాడికి ప్లాట్లు అమ్ముకొని, పొలాల్ని పొలాలుగానే ఉంచి జనాల్ని మోసగించారని మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖల పనితీరుపై బుధవారం మున్సిపల్ కౌన్సిల్‌లో సమీక్ష నిర్వహించిన ఆయన పట్టణాభివృద్ధికి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులకు పలుకీలక సూచనలు చేశారు. కొద్దిపాటి స్థలంలో అయినా నిబంధనల ప్రకారమే లే అవుట్లు వేయాలని, అత్యాశకు పోకుండా ప్రజలకు అందుబాటులో ధరలు ఉంచాలని చెప్పినందుకు గతంలో తనను, తమ పార్టీని కొందరు విమర్శించారని ప్రత్తిపాటి తెలిపారు. ఇదివరకు చేసినట్టే, ప్రస్తుత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారీతిన చేస్తామంటే కుదరదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేసే వెంచర్లను మాత్రమే అనుమతించాలని, అలాంటివాటినే ప్రజలు ప్రోత్సహించాలని ప్రత్తిపాటి సూచించారు. ఇప్పుడున్నది కూటమిప్రభుత్వమని, ఎక్కడ ఏం జరిగినా ముఖ్యమంత్రి , మంత్రులు వెంటనే స్పందిస్తారని, పరిస్థితి అప్పటివరకు తెచ్చుకోకుండా అన్నిశాఖల యంత్రాంగం అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి పనిచేయకుండా చేసినట్లు నమ్మించే ప్రయత్నాలు కూటమి ప్రభుత్వంలో కుదరవని, అలాంటి ఆలోచనల్లో ఎవరైనా ఉంటే తక్షణమే తమపద్ధతి, ఆలోచనా విధానం మానుకోవాలని ప్రత్తిపాటి హెచ్చ రించారు. సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంఘ నిర్మాణ పటిష్టత - బాపట్లలో యువజన కమిటీలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు పారేపల్లి మహేష్, కార్యనిర్వాహక అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు, బాపట్ల జిల్లా అధ్యక్షులు పచ్చబట్ల గంగరాజు పాల్గొని బీసీల హక్కుల సాధన కోసం గ్రామ స్థాయి వరకు సంఘ నిర్మాణం పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడిగా పి.డోల శివకుమార్, చీరాల నియోజకవర్గ అధ్యక్షుడిగా విన్నకోట జగదీష్, ప్రధాన కార్యదర్శిగా గోసాల శ్రీను, రేపల్లె నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా చెన్ను పోతురాజు, చెరుకుపల్లి మండల అధ్య క్షుడిగా పులిమి జానకిరామయ్య, బీసీ నాయకులు పాల్గొన్నారు.

చెస్ ఛాంపియన్‌షిప్-2025లో సంచలన ఫలితాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్ యూనివర్సిటీలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ మూడో రౌండ్‌లో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. తమిళనాడుకు చెందిన టాప్ సీడ్ పి.ఇనియన్‌ను మహారాష్ట్ర ఆటగాడు దిలీప్ భోయిర్ పరాస్ డ్రాలో నిలిపాడు. రైల్వేల జీఎం సయంతన్ దాస్ను కేవలం 12 ఏళ్ల ఆంధ్ర ప్రతిభావంతుడు అందమూల హేమల్ వర్షన్ ఓడించి సంచలనం సృష్టించాడు. మూడో రౌండ్ ముగిసే సరికి 27 మంది ఆటగాళ్లు చెరో మూడు పాయి ంట్లతో అగ్రగాములుగా ఉన్నారు. సెమీ స్లావ్ డిఫెన్స్‌లో ఇని యన్ వరుసగా రెండు తప్పిదాలు చేయడంతో దిలీప్ అంది పుచ్చుకు న్నాడు. ఎక్స్ఛేంజ్ సాక్రిఫైస్‌తో ఆధిక్యం సాధించిన దిలీప్, క్వీన్‌తో చెక్‌మేట్ ప్రయత్నంలో బిషప్ త్యాగం తప్పుగా చేయడంతో ఇనియన్ తిరిగి సమ తుల్యం సాధించాడు. చివర్లో ఇనియన్ పాన్ ప్రమోషన్‌ను దిలీప్ నైట్ సాక్రిఫైస్‌తో అడ్డుకోవడంతో 71 మూవ్‌ల తర్వాత గేమ్ డ్రాగా ముగిసింది. కేవలం 12 ఏళ్ల హేమల్ వర్షన్ సిసిలియన్ డిఫెన్స్‌లో జీఎం సయంతన్ దాస్పై ఘనవిజయం సాధించాడు. 25వ మూవ్‌లో క్వీన్‌ను వదిలిపెట్టినప్పటికీ, హరిదేవ్ పట్టుకోకపోవడంతో గుప్తావిరికి పైచేయి సాధించాడు. ఆంధ్ర ప్రముఖ ఆటగాడుజీఎం లలిత్ బాబు, ట్రాంపోవ్స్కీ ఆరంభంలో వేదా ంత్ గార్గ్‌పై ఎగబాకిన గేమ్‌లో 45 మూవ్‌లలో గెలి చాడు. జీఎం ఎలెక్ట్ ఎస్.రోహిత్ కృష్ణ, అభిషేక్ కెల్కర్‌పై నిమ్జో ఇండియన్ డిఫెన్స్‌లో ఎక్స్ఛేంజ్ ఆధిక్యం సాధించి గెలిచాడు. యువకుడు ఆదిక్ లెనిన్ థేఫేన్, జమ్మూ అండ్ కశ్మీర్ ఐఎం సోహమ్ కామోత్రాను కేవలం 28 మూవ్‌లలో ఓడించాడని ఆంధ్ర చెస్ అసోసియేషన్ సెక్రటరీ కె.జగదీశ్ తెలిపారు.

విజయవంతమైన ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-మంగళగిరి : నిర్మల ఫార్మసీ కళాశాలలో బుధవారం ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ నిర్మా ణంలో ఇలాంటి అవకాశాలు కీలకపాత్ర వహిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన 40 మంది అభ్యర్థులు ఇంటర్వ్యూలలో పాల్గొ న్నారు. అభ్యర్థులకు ముందుగా వ్రాతపరీక్ష నిర్వహి ంచి, అనంతరం ముఖా ముఖి ఇంటర్వ్యూలు చేపట్టారు. ఎంపికైన విద్యా ర్థులు రాబోయే అక్టోబర్ 1వ తేదీ నుంచి విధుల్లో చేరను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాశాల కరస్పాం డెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి ఎంపికైన విద్యా ర్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఫస్ట్‌సోర్స్ లాబొరేటరీ సొల్యూషన్స్, హైదరాబాద్‌కు చెందిన టి.రవీంద్ర, కోఆర్డినేటర్లు వి.జోజిబాబు, సిహెచ్ భార్గవ్ గోపీ తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కన్నా నేత్రదానం గొప్పది

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో బుధవారం కాకాని శంకర్ కంటి జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. అన్ని దానాలలో కన్నా నేత్రదానం గొప్పదని, కాకాని శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నలుమూలల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. ఈ శిబిరంలో 150 మంది రోగులు హాజరు కాగా 25 మందికి శుక్లాలు గుర్తించి నట్లు డాక్టర్ ప్రసన్నకుమార్ తెలిపారు. ఉచితంగా పరీక్షలు నిర్వహించి షుగర్, బీపీలకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. శంకర్ కంటి వైద్య సిబ్బంది సైదులు రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి, వంగా పిచ్చిరెడ్డి, చల్లపల్లి పానయ్య, ఆర్ఎంపీ డాక్టర్ కృష్ణలు పాల్గొన్నారు.

బర్లీ పొగాకు వేయవద్దు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ తహశీల్దార్ కార్యాలయంలో బ్లాక్ బర్లీ, టొబాకో సాగు చేయటం నిషేధమని టాస్క్ ఫోర్స్ కన్వీనర్, తహశీల్దార్ సురేష్‌నాయక్, మండల వ్యవ సాయ అధికారి జీ. వరలక్ష్మి, ఉద్యానవధికారి రసూల్ అన్నారు. మండలంలోని వీఆర్వోలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ అధికారులకు బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విలేజ్ ఉద్యానవన అధికారులకు సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక తహశీల్దార్ సురేష్ నాయక్ మాట్లాడుతూ మండలంలోని ఏ ఒక్క రైతు కూడా బ్లాక్‌బర్లీ పొగాకు పంటను సాగు చేయవద్దని, రైతులకు అవగాహన కలిగించాలన్నారు. ఏ ఒక్క రైతు అయినా బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేసినట్లయితే టాస్క్ ఫోర్స్ అధికారుల ద్వారా పంట చెడగొట్టడం జరుగుతుందన్నారు. వైట్‌బర్లీ వేసే రైతులు కూడా తప్పనిసరిగా కంపెనీ వారి నుండి బాండ్లు పొందిన తర్వాత మాత్రమే బాండ్ లో చూపించినంత విస్తీర్ణం మాత్రమే వేయాలని తెలిపారు.

పెమ్మసాని నాగేశ్వరరావుకు సన్మానం

విశాలాంధ్ర-వినుకొండ : విజయవాడలో ఏపీ ఇరిగేషన్ కార్యాలయంలో ఇరిగేషన్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పెమ్మసాని నాగేశ్వరరావును జీవీ ఆంజనేయులు, తదితర నాయకులు సన్మానించారు.

ఘనంగా గుర్రం జాషువా జయంతి

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు బలహీన వర్గాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బుధవారం నారాయణపురం బంగ్లా కూడలి ప్రాంతంలో గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ షరీఫ్, మాశెట్టి పుల్లారావు, గద్దల వేదమణి, గరికపాటి వెంకట కుమార్, పోతుల వెంకటేశ్వర్లు, పఠాన్ రహీం పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా తాడికొండ గ్రామం D.No:- 1-229లో నివాసం ఉంటున్న కాలారి వెంకటేశ్వర్లు S/o సుబ్బారావుకు సంబంధించిన దస్తావేజులు ది 10/6/2025న ఇంటి నుండి బైక్‌పై గ్రామంలోని సినిమా హాలు వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా ఎక్కడో జారి పోయినవి. ద.వె. నెం.1113/2013 లింక్ దస్తావేజు నెం. 179/1957 ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు. ఫోన్ నెంబర్ : **9951788354**

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, మేడికొండూరు మండలం, డోకిపర్రు గ్రామం, డోరు నెం.1-169రు కాపురస్తులు లేటు గుంటుపల్లి నాగయ్య గారి కుమారుడు **గుంటుపల్లి భాస్కరరావు** (సెల్:98853 60491) తెలియజేయునది- నా తండ్రి గుంటుపల్లి నాగయ్య గారి పేరిటకు ది.31-05-2001న ఫిరంగిపురం ఎస్ఆర్ఓ నందు విక్రయ దస్తావేజు నెం. 658/2001 రిజిష్టరు కాబడినది. అనంతరం నా తండ్రిగారు మరణించినారు. ది.21-03-2025న నెం.658/2001 ఒరిజినల్ విక్రయ దస్తావేజును డోకిపర్రు నుండి పేరేచర్ల సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

మట్టిఖర్చులకు సాయం అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : టీడీపీ శ్రేణుల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. గ్రామీణ మండలంలోని శ్రీనగర్లో మృతి చెందిన పార్టీ నాయకుడు అవుతు నారాయణరెడ్డి(80) అంత్యక్రియలు బుధవారం నిర్వహించారు. దాంతో పార్టీ స్థానిక నాయకులు ఆయన మట్టి ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా దాచేపల్లిలో బెల్లంకొండ అనసూర్యమ్మ బుధవారం మృతి చెందారు. అంత్యక్రియల్లో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK AHAMED** (Old Name), S/o. **SHAIK SUBHANI**, Resident of Door No: 17-7-10/5, 4th Lane, Anandapet, Guntur, Guntur District, Andhra Pradesh - 522003. I have changed my name as **SHAIK AHAMAD** (New Name) S/o. **SHAIK SUBHANI**. Hereafter my name is known as **SHAIK AHAMAD** (New Name) S/o. **SHAIK SUBHANI**.

CHANGE OF NAME & DOB

I, **KUSUMA** mother of **No: 2608317N**, Rank: **HAV**, **Siva Satyanarayana Jakkam**, R/o. Gogulamudi Vill, Pedanandipadu Mdl, Guntur Dist, Andhra Pradesh - 522015, have changed my name from **KUSUMA** to **JAKKAM KUSUMAMBA** and my **correct date of birth is 01-01-1961** but not 15-10-1964 vide affidavit dated 24-09-2025 before the Notary. Henceforth I will be called as **JAKKAM KUSUMAMBA (DOB: 01-01-1961)** for all purposes.

వైద్య ఖర్చులకు ఎమ్మెల్యే ఎల్‌ఓసిలు అందజేత

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ మండలం విఠంరాజు పల్లి గ్రామానికి చెందిన వజ్రాల రామ కృష్ణారెడ్డి, కోరకుల మల్లేశ్వరి లకు ముందస్తు వైద్యఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్‌ఓసి పత్రాలను ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు బుధవారం అందజేశారు. రామకృష్ణారెడ్డి, మల్లేశ్వరి కుమార్తెకు ఆనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఆపరేషన్ నిమిత్తం డబ్బు లేక పడుతున్న ఇబ్బందులను కుటుంబ సభ్యులు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి ఇరువురికి 17 లక్షల 50 వేలు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ వో సి లు మంజూరు చేయించి బుధవారం అమరావతిలోని చీఫ్ విప్ ఛాంబర్ లో జీవి ఆంజనేయులు చేతుల మీదగా ఎల్‌ఓసి పత్రాలను అందజేశారు.

తాగు నీటి శాంపిల్స్ తీసి ల్యాబ్‌కి పంపేలా పర్యవేక్షించాలి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో విధులు కేటాయించ బడిన జిల్లా (నోడల్) అధికారులు ప్రతి రోజు త్రాగునీటి శ్యాంపిల్స్ తీసి, ల్యాబ్‌కి పంపేలా పర్యవేక్షణ చేయాలని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. బుధవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో నియంత్రణ చర్యల కోసం జిల్లా కలెక్టర్ విధులు కేటాయించిన నోడల్ అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ, నోడల్ అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాలలో ఏఎన్ఎంలు, సచివాలయ కార్యదర్శులు చేపట్టిన డయేరియా అవగాహన కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. డయేరియా లక్షణాలతో మెడి కల్ క్యాంప్‌కు వచ్చే వారు, వారిలో అక్కడే చికిత్స తీసుకునే వారు, జిజిహెచ్ కి రిఫర్ చేయబడే వారి వివరాలను నివేదిక ఇవ్వాలన్నారు. క్షేత్ర స్థాయిలో జిఎంసి సిబ్బంది, అధికారులు అందుబాటులో ఉంటారని, నోడల్ అధికారులు తమ దృష్టికి వచ్చే త్రాగునీటి, పారిశుధ్యం వంటి సమస్యలను వారితో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. నోడల్ అధికారుల దృష్టికి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

అధికారుల నిర్లక్ష్య ఫలితమే డయేరియా, డెంగీ

- సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రగతినగర్‌లో మౌలిక అవసరాలు శూన్యం
- అధికారుల నిర్లక్ష్యానికి దర్పణం
- సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా తాగునీరు కలుషితమై అపరిశుభ్రత పారిశుద్ధ్యం వలన గుంటూరు శివారు ప్రాంతంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలు డయేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడుతున్నా రని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ విమర్శి ంచారు. రోజు రోజుకీ పెరుగుతున్న డయేరియా కేసులు నేపథ్యంలో సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ బుధవారం పాత గుంటూరు శివారులోని ప్రగతి నగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్ కుమార్ ప్రగతి నగర్‌లోని ప్రతి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో కూనారిల్లుతూ ఇంట్లోనే వైద్య సేవలు తీసుకుంటున్న పేషంట్లను వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నగర శివారు ప్రగతి నగర్ లోని ప్రజలు గత నాలుగైదు రోజులుగా డయేరియాతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో అనేక అపరిశుభ్ర వాతావరణం నెలకొందని ధ్వజమెత్తారు. డ్రైనేజీ వ్యవస్థ ఈ ప్రాంతంలో అస్తవ్యస్తంగా ఉందని, సరైన రోడ్లు లేక వర్షాలతో వచ్చిన నీరు గుంతలలో నిల్వ ఉండి ఆ నీటిపై దోమలు ఆవాసాలు ఏర్పాటు చేసుకొని ప్రజలు రోగాల బారిన పడేందుకు దోహదపడుతున్నాయని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలకు వచ్చే అరకొర నీరు కలుషితం అవడం వలన అక్కడి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 17 సంవత్సరాలుగా సీపీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రగతి నగర్ లోని ప్రజలకు మౌలిక అవసరాలు కల్పించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. విరివిగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో అధికారులు తాగునీరు పైప్ లైన్లను పారిశుద్ధ్యం పై ముందస్తు చర్యలు చేపట్టినట్లైతే కొంతమేరకు రోజురోజుకు డయేరియా కేసులు పెరుగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం తప్పుడు ప్రకట నలు చేసి ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వైద్య శాఖతో సంప్రదింపులు జరిపి పేద, అట్టడుగు ప్రజలు నివసించే ప్రాంతాలలో నగర శివారుల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నూతల పాటి చిన్న, నగర కమిటీ సభ్యులు, లక్ష్మి, జంగాల చైతన్య, విరిగినేని వెంకటేశ్వర్లు, చల్లా మరియదాసు, పున్నయ్య, స్థానిక నాయకులు ఏసు, అంకమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి రాంప్రసాద్ రెడ్డికి స్వాగతం పలికిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయంకి తొలి సారిగా విచ్చేసిన రాష్ట్ర రవాణా, క్రీడా శాఖల మంత్రి రాంప్రసాద్ రెడ్డికి విశ్వవిద్యాలయ తెలుగు విద్యార్థి విభాగం నాయకులు ఘనస్వాగతం పలికారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి, విశ్వవిద్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేయాలని, విశ్వవిద్యాలయం విద్యార్థుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడిందని తెలియజేశారు. టీఎన్ఎస్ఎఫ్ సమన్వయకర్త డాక్టర్ మందూరి వెంకటరమణ, అధ్యక్షులు బత్తుల హేమంత్ కుమార్, యశ్వంత్, అనిల్, ఉపేంద్ర, మోహన్, భాను తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం: డీఎంహెచ్ఓ రవి

విశాలాంధ్ర-దుర్గి : జిల్లాలో సీజనల్ వ్యాధుల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.రవి సూచించారు. దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ విషజ్వరాలు ప్రబలకుండా డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే, కుటుంబ సభ్యుల ఆరోగ్యంపై ప్రజల నుంచి వివరాలు సేకరించాలని అన్నారు. ధర్మవరంలో జరుగుతున్న స్వస్థసశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. వైద్య సిబ్బంది ముఖ్యంగా విధుల పట్ల సమయభావం పాటించాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసేందుకు రోజువారీ తనిఖీలో భాగంగా పిడుగురాళ్ల, కరాలపాడు, మాదుగుల, దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ నిమిత్తం వచ్చారని తెలిపారు. ఆయన వెంట ఇన్‌చార్జ్ డీఐఓ, జిల్లా టీబీ ఇన్‌చార్జ్ డి.హనుమకుమార్, స్థానిక వైద్యులు డాక్టర్ భానుప్రకాష్, సైదులు ఉన్నారు.

నైపుణ్యాభివృద్ధి జాబ్ మేళాలో 51 మంది ఎంపిక

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిరుద్యోగ సమస్య నిర్మూలనలో భాగంగా యువతకు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి ఈ.తమ్మాజీరావు తెలిపారు. ఏపీఎస్ ఎస్‌డీసీ స్కిల్ హబ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ జాబ్ డ్రైవ్‌కు 10 ప్రముఖ కంపెనీలు హాజరు కాగా 138 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారిలో 51 మంది నిరుద్యోగులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా కాలేజీ ప్రిన్సిపల్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ ఈ జాబ్ మేళాను నిర్వహించడం సంతోషకరమని, నియామక పత్రాలు అందుకున్న యువతకు అభినందలు తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ఉద్యోగకల్పనాధికారి యం. రవీంద్రనాయక్, పిడుగురాళ్ళ స్కిల్‌హబ్‌కో ఆర్డినేటర్ పి.శ్రీకాంత్, వీరాంజినేయులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.వెంకటనరసయ్య, కంపెనీల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల్లో ప్రచారం

విశాలాంధ్ర-దాచేపల్లి : స్వచ్ఛతసేవా కార్యక్రమాన్ని బుధవారం ముత్యాలంపాడు గ్రామానికి స్వచ్ఛరథం వచ్చింది. ప్లాస్టిక్ డబ్బాలు, ఇనుప సామాగ్రి, పాత పుస్తకాలు, వస్తువులను మార్పిడి చేసుకొని వాటికి సరిపడా నగదు ఇచ్చారు. ఎంపీడీఓ ఉల్లంగుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక టీజేపీఎస్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బివిహెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై కోర్టు న్యాయవాది స్వదీప్తి తేరా మాట్లా డుతూ విద్యార్థులు కేవలం విద్యతో మాత్రమే కాకుండా వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషకరమని, మహాత్మా గాంధీ కన్న కలలను సాకారం చేసే బాధ్యత ప్రతి ఒక్క యన్‌యస్ యస్ వాలంటీర్ తీసుకోవాలని చెప్పారు. అంతే కాకుండా మానవ జీవితంలో ఆత్మ సంతృప్తి చాలా ముఖ్యమని గురజాడ అప్పారావు చెప్పిన మాటలలో "సొంత లాభం కొంత మానుకు పొరుగువానికి తోడు పడవోయ్" అనే నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ చలపతి (ఆస్ట్రేలియన్ డెంటల్ హాస్పిటల్) మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటంలో యువత బాధ్యత తీసుకోవాలని చెప్పారు. అనంతరం యన్‌యస్‌యస్ వాలెంటర్స్‌కి ముఖ్య, గౌరవ అతిథి లు, ప్రిన్సిపాల్స్ చేతులమీదుగా ఉత్తమ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందించారు. కళాశాల పిజి ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ అనితా దేవి, గుంటూరు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, కళాశాల యన్‌యస్‌యస్ అధికారి ఆర్ జయశైలజ, వాలెంటర్స్ పాల్గొన్నారు.

పే రివిజన్ కమిటీ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-అమరావతి : రాష్ట్ర ప్రభుత్వం పే రివిజన్ కమిటీ ఏర్పాటు చేసి 30 శాతం ఇంటిరియం రిలీఫ్ వెంటనే ఇవ్వాలని పెదకూరపాడు, అమరావతి మండల రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం డిమాండ్ చేస్తూ తీర్మానం చేసింది. బుధవారం అమరావతి పెన్షనర్స్ సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి సంఘ అధ్యక్షులు ఎన్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో గౌరవ అధ్యక్షులు వై.సుబ్బారావు మాట్లాడుతూ ఇప్పటివరకు బకాయి ఉన్న నాలుగు డీఏలు వెంటనే చెల్లించాలని దసరాకు కనీసం ఒక డీఏ అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాడ్యూటీ, హాఫ్ పే లీవ్స్ సరెండర్ లీవ్ మొత్తం వెంటనే చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ మాజీ అధ్యక్షులు గుంటుపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ నెల నెల రూ.300 మినహాయిస్తున్న హెల్త్ కార్డులు పనిచేయడం లేదన్నారు. ప్రజలలో భాగమైన తమను ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమని అన్నారు. తొలుత జిల్లా మాజీ అధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వర రావు వర్ధంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వి.శర్మ భాస్కర రెడ్డి, బి.శివరామయ్య, వీరయ్య, అమీర్ ఖాదర్, జె.లక్ష్మీనారాయణ, రాయప్ప, హనుమంతరావు, ప్రఫుల్లరాణి, అప్పారావు, ఇందిరా కుమారి తదితరులు పాల్గొన్నారు.

భాషలు, భాషోపాధ్యాయులపై నిర్లక్ష్య వైఖరి తగదు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భాషలు, భాషోపాధ్యాయుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని ఆంధ్రప్రదేశ్ హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనిమిరెడ్డి విజయ్ కుమార్, మేడికొండ సదానందబాబులు ఒక ప్రకటనలో అన్నారు. జీఓ 91కి భిన్నంగా భాషేతరులకు అప్‌గ్రేడేషన్ పదోన్నతులలో స్థానం కల్పిస్తూ అమలుపరచుట వలన డీఎస్సీ ద్వారా లాంగ్వేజ్ పండితులుగా నియమితులై భాషలు బోధిస్తున్న భాషోపాధ్యాయుల పదోన్నతుల్లో భాషా పరిజ్ఞానం లేని, భాషా బోధన అనుభవం లేని ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఎస్జీటీలకు కేవలం భాషల సర్టిఫికెట్ ఉన్నారనే కారణంతో అప్‌గ్రేడ్ పదోన్నతులు కేటాయించడం వలన తెలుగు-950 మంది, హిందీ భాషా పండితులు-350 అప్‌గ్రేడ్ పదోన్నతి పొందక తమ కేడర్ కోల్పోయి వర్క్‌ఏడ్జెస్ట్ పోస్టులలో జీతాలు పొందుతూ ఉన్నత పాఠశాలల్లో భాషలు బోధిస్తూ వెట్టిచాకిరి చేస్తున్నారన్నారు. దీనిపై కోర్టు భాషా పండితులకు అనుకూలంగా తీర్పులు ఇచ్చినా విద్యాశాఖ అమలుపరచకపోవడం గమనార్హం అన్నారు. ఇది భాషల పట్ల జరిగిన అన్యాయంగా భావిస్తున్నామన్నారు. వెంటనే భాషలు, భాషోపాధ్యాయులకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించి వారిని ఎస్ఏ భాషలుగా గుర్తించాలని కోరారు.

అమ్మవారి ఆశీస్సులు అందరికి ఉండాలి

- వేద సీడ్స్ ఈడీ తులసి ధర్మచరణ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దసరా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా బుధవారం గోరంట్లలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సొసైటీ (పెద్ద గుడి) సన్నిధిలో అన్నపూర్ణ దేవి అలంకారణలో ఉన్న అమ్మవారిని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ దర్శించుకున్నారు. వేద పండితులు ధర్మచరణ్‌కు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో పాల్గొనడం ఎంతో శుభకార్యం అని, అమ్మవారి ఆశీస్సులు అందరూ పొందాలని, సమాజం మంచిదిశగా నడవాలని కోరారు. దసరా పండుగ అనేది విజయానికి, ధర్మానికి, సత్యానికి ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి ఇంట్లో ఆనందం, శాంతి, సౌభాగ్యం నిండాలని అన్నారు. ఈ పండుగ మనకందరికీ మంచి మార్గాన్ని చూపే శక్తి కలిగించాలని, సమాజం శ్రేయస్సు కోరుతూ, జీవన విధానంలో ధర్మం పాటించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.చంద్ర శేఖర్, దేవస్థాన చైర్మన్ కంచర్ల ఆంజనేయులు, అధ్యక్షులు యర్రంశెట్టి శెట్టివేణు గోపాల్, ప్రధాన కార్యదర్శి గజవల్లి శివన్నారాయణ , కోశాధికారి దేవరశెట్టి సురేష్ , ఉపాధ్యక్షులు దేవరశెట్టి (చిన్ని) సత్యనారాయణ, పాల్గొన్నారు.

తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని దుర్గా భవానీ కాలనీ వాసులు తాగునీటి కోసం బుధవారం రోడ్డెక్కారు. అక్కడి మహిళలు బిందెలు చేత పట్టుకొని రాష్ట్రీయ రహదారి పైకొచ్చి ధర్నా చేశారు. ఇంటి పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తు న్నప్పటికీ తాగు నీరు ఎందుకు సరఫరా చేయరని అధికారులను ప్రశ్నించారు. కాలనీ చుట్టూ దట్టంగా పెరిగిన చెట్లతోపాములు సంచరిస్తున్నాయని భయాందోళనవ్యక్తం చేశారు. సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళ చేస్తామని అధికారులను హెచ్చరించారు.

ఘనంగా మూడో రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు



విశాలాంధ్ర- తెనాలి : పట్టణ పరిసర ప్రాంత గ్రామాలలో మూడో రోజు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. కూడళ్ళలో ఏర్పాటు చేసిన అమ్మవారి భారీ విగ్రహాలకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. బుధవారం రోజు సుల్తానాబాద్‌లోని దుర్గా అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి అన్నపూర్ణ అమ్మవారి అలంకారంతో దర్శనమిచ్చారు. స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు, శివాజీ చౌక్‌లోకి శ్రీ కాళీమాత అమ్మవారు, దేవీచౌక్‌లోని శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. మారీస్‌పేటలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవికి శ్రీ గాయత్రి మాత అలంకారం చేశారు. చంద్రబాబునాయుడు కాలనీలోని విజయేశ్వర సహిత విజయదుర్గ ఆలయంలో శ్రీ గాయత్రి మాతగా అలంకరించి భక్తులు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. భక్తులు విరివిగా పాల్గొన్న పలు ప్రాంతాలలో పూజలు నిర్వహించుకున్నారు.

కార్మికుల పనిగంటల పెంపుపై కార్మిక సంఘాల ఆగ్రహం

■ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పనిగంటలను పెంచుతూ శ్రామిక వర్గాన్ని దోపిడీ చేస్తున్నాయని ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్‌లు ఆరోపించారు. బుధవారం మంగళగిరి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. 'కార్మికుల శ్రమను గౌరవించాలి-పని గంటల పెంపు రద్దుచేయాలి' అంటూ నినాదాలు చేశారు. చిన్ని సత్యనారాయణ, అన్నవరపు ప్రభాకర్, సీఐటీయూ నేత బాలాజీ, ఎస్ఎస్ చెంగయ్యలు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు పెట్టుబడిదారులు, కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటూ కార్మిక వర్గాన్ని అణగదొక్కుతున్నాయన్నారు. కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8గంటల పనిదినాన్ని పెంచడం కార్మికుల హక్కులపై దాడి చేయడమేనని అన్నారు. కార్మికులు రోజూ 8 గంటలు శ్రమిస్తేనే శరీర కంగా, మానసికంగా మిగతా జీవితాన్ని సవ్యంగా గడప గలరు. కానీ ఇప్పుడు 13 గంటల పని దినాలను అమలు చేస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టేస్తున్నారు.. మహిళలకు పగలు సైతం రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు వారిని రాత్రి పూట విధులలో పెట్టే తీర్మానం చేయడం అత్యంత దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. పెంచిన పనిగంటలను వెంటనే రద్దుచేయాలని, కనీస వేతనాలను పెంచి, సమయానికి చెల్లించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సంక్షేమ పథకాలను విస్తరించి, కార్మికులకు నేరుగా లబ్ధి చేకూరేలా చూడాలని, కార్మిక చట్టాలను కార్పొరేట్ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చకుండా శ్రామిక వర్గ ప్రయోజనాలకు అనుగుణంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు, ఉడత శ్రీనివాసరావు, నందంచిన్న, బందాశ్రీను, శ్రీనివాసరావు, మల్లార్ వాసు, వల్లభా పురం నాగేశ్వరరావు, సీఐటీయూ నాయకులు జైవీ రాఘవులు, పిల్లలమర్రి బాలకృష్ణ, ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

డయేరియాపై ప్రజలు అపోహలకు వద్దు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: డయేరియాపై ప్రజలు అపోహలకు గురి కావద్దని, కాచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ, ఇంటిలో సిద్ధం చేసిన ఆహారాన్నే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా కోరారు. బుధవారం గుంటూరు నగర పాలక సంస్థ పరిధి లోని ప్రగతి నగర్‌లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జీఎంసీ మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు లతో కలిసి జిఎంసి సిద్ధం చేసిన కిట్స్ పంపిణీ చేసి స్థానిక ప్రజలతో మాట్లాడి, సదరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మొబైల్ మెడికల్ కిట్లను పరిశీలించి యాదవబజార్ లోని శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ని పరిశీలించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ, నగర పాలక సంస్థ ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సాంబశివ పేటలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) వ్యవస్థాపన దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సేవా స్ఫూర్తి, సమాజం పట్ల బాధ్యతా భావం పెంపొందించే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. క్యాంపస్ పరిసరాలలో శుభ్రత కార్యక్రమం చేపట్టి విద్యార్థులకు పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీ నిర్వహించి మొక్కల నాటకం కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపు పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు కట్టుబడి ఉన్నారని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి ప్రధాన అతిథిగా హాజరై, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కృషిని అభినందించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవా తత్వాన్ని పెంపొందించి దేశాభివృద్ధికి తోడ్పడే శక్తిని ఇస్తాయని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.మాధవిలతో, జి.సుచరిత, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

పోటీ ప్రపంచంలో రాణించాలంటే నైపుణ్యాలు నేర్చుకోవాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : స్థానిక యనమదలలో గల కిట్స్ అక్షర్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామ కోటయ్య విచ్చేసారు. కోయి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యతో పాటు ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఇండస్ట్రీలకు కావాల్సిన నూతన నైపుణ్యాలను కోడింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవాలని సూచించారు. శేఖర్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు కలిసి మెలిసి స్నేహ పూర్వకమైన వాతావరణంలో మంచి విద్యను, నైపుణ్యాలను నేర్చు కోవాలన్నారు. కార్యక్రమానికి వివిధ విభాగాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.

జాలాదిలో వైద్య ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర-యడ్లపాడు : మండలంలోని జాలాది గ్రామంలో బుధవారం యడ్లపాడు ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖాధికారులు వైద్య శిబిరం నిర్వహించారు. స్వస్థ నారీ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాలాది ఆరోగ్య సచివాలయం పరిధిలో 71 మంది స్త్రీలకు వివిధ ఆరోగ్య పరీక్షలు, కాన్సర్ స్క్రీనింగ్, షుగర్, బీపీ, హీమోగ్లోబిన్ పరీక్షలు చేసారు. వైద్యాధికారి గర్భిణీ స్త్రీలకు టీటీ వాక్సిన్‌తో పాటుగా ఐరన్, కాల్షియం బిళ్ళలు ఇచ్చి, కుటుంబ నియంత్రణ సలహాలు తెలియచేసారు. ఆర్సీహెచ్ పోర్టల్‌లో ఆన్‌లైన్ చేసి, చిన్నారులకు వాక్సినేషన్ చేశారు. జిల్లా మలేరియా అధికారి రవి రత్నాకర్, వైద్యాధికారి పి.భరద్వాజ్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దిచక్ర వాహనాల దొంగల గ్యాంగ్ అరెస్ట్

■ 10 ద్విచక్రవాహనాలు, ఒక కేటీఎం స్పోర్ట్ బైక్ స్వాధీనం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పోలీసు స్టేషన్ పరిధిలో వరుసగా జరిగిన ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసులను మంగళగిరి గ్రామీణ సీఐ వై.శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌లు ఛేదించారు. బుధవారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బైక్ చోరీలు చేసిన నిందితుల వివరాలను గ్రామీణ సిఐ వై.శ్రీనివాసరావు, ఎస్సై చిరుమామిళ్ల వెంకట్‌లు వెల్లడించారు. దొంగలించిన పది బైకులను స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులు, వీరిలో మైనర్ బాలురు కూడా ఉన్నారు. వారందరినీ గ్రామీణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి స్వాధీనం చేసిన వాహనాల్లో ఒక కేటీఎమ్ స్పోర్ట్స్ బైక్ కూడా ఉండటం విశేషం. దొంగల గ్యాంగ్‌లో ప్రధాన నిందితులు లేళ్ల పవన్ తేజ, ఏ.క్రాంతి తేజ, ఏ.పవన్, తేజావత్ ప్రకాష్, పెదల అంకమ్మరాజు, ఏ.రాజు, ఇసుకపల్లి కీర్తి దాసు కాగా, వీరితో పాటు తుళ్లూరు గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు కూడా ఉన్నారు. ప్రధాన నిందితుడు లేళ్ల పవన్ తేజ తుళ్లూరులోని టిడ్కో గృహాలలో నివసిస్తూ మిత్రులతో కలిసి దొంగతనాలు చేస్తున్నాడు. రౌడీ షీటర్‌గా గుర్తింపు పొందిన ఇసుకపల్లి కీర్తి రాజు దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసి రిసీవర్‌గా వ్యవహరించా డని పోలీసులు వెల్లడించారు. ఫిర్యాదుదారు నవులూరు గ్రామానికి చెందిన మర్రి దుర్గ నాగ మల్లేశ్వరరావు ఇంటి ముందు పార్క్ చేసిన కేటీఎమ్ బైక్‌ను ఆగస్టు 22వ తేదీ రాత్రి దొంగలు అపహరించడంతో కేసు నమోదు అయ్యింది. విచారణలో బయటపడ్డ వివరాల ప్రకారం, నిందితులు చెడు వ్యసనాలకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మోటార్ సైకిళ్లను దొంగిలించి నంబర్ ప్లేట్ మార్చి వాడుకోవడం, అమ్మేయడం లేదా తాకట్టు పెట్టడం చేసేవారని తెలిసింది. మంగళగిరి మండలంలోని ఆత్మకూరు, నవులూరు, నిడమర్రు, చినకాకాని, ఎర్రబాలెం గ్రామాల్లో తాళం వేసి ఉన్న వాహనాలను ఎంచుకొని దొంగతనం చేసినట్లు దర్యాప్తులో తేలింది. దొంగలించిన వాహనాలను కొనుగోలు చేసిన వారు, తాకట్టు పెట్టుకున్న వారిపైనా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని సీఐ, ఎస్సైలు స్పష్టం చేశారు. కేసు దర్యాప్తులో మంగళగిరి రూరల్ హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, ఏఎస్ఐ రత్నరాజు, హెడ్ కానిస్టేబుల్ రాము, హెడ్ కానిస్టేబుల్ చలమురావు, కానిస్టేబుల్ సాగర్ పాల్గొన్నారు.

పంట పొలాలు నీట మునగకుండా చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : అధిక వర్షాలు కురిసి, పంట పొలాలు నీట మునగకుండా సత్వరమే సంబంధిత అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర పూర్వ కార్యదర్శి పి.మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంటీఎంసీ పరిధిలోని కొలనుకొండ, వడ్డేశ్వరం గ్రామాల పరిధిలో ఉన్న నీట మునిగిన పొలాలను సీపీఎం నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. మధు మాట్లాడుతూ డ్రైనేజీ బోర్డు నిర్లక్ష్య, నిర్వాహకం వల్ల తాడేపల్లి మండలంలో కొలనుకొండ, వడ్డేశ్వరం, గుండిమెడ, మెల్లంపూడి, కుంచనపల్లి గ్రామాల రైతుల పొలాలు నీట మునిగాయని ఆయన ఆవేదన చెందారు. కుంచనపల్లి గ్రామం అపర్ణ అపార్ట్మెంట్ వద్ద నుంచి ప్రాతూరు, కుంచనపల్లి మీదుగా గుండిమెడ, మెల్లంపూడి, వడ్డేశ్వరం కొలనుకొండ కేవీఎల్‌యూ వరకు ఉన్న పంట పొలాల డ్రైనేజీ కాలువ శుభ్రం చేయక, పూడుకుపోవడం వలనే పంటలు ముంపుకు గురయ్యాయన్నారు .దొంతి రెడ్డి వెంకటరెడ్డి, పల్లె కృష్ణ, నాగ పోగు విజయ రాజు, గుంపెన వెంకటేశ్వరరావు, పలివెటి శ్రీనివాసరావు, కొండ ఉష తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ నగర్‌లో అతిసార

– ఆందోళనలో ప్రజలు... అప్రమత్తమైన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్, బాబు జగజీవన్ రామ్ కాలనీలో అతిసార లక్షణాలతో బాలుడు మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడు. లక్షణాలు కనిపించడంతో యూపీహెచ్‌సీ ప్రధాన వైద్యులు మానస మంజరి అప్రమత్తమయ్యారు. ఆ ప్రాంతంలో వైద్య బృందాన్ని పంపి సర్వే చేయించారు. ఒకరోజు అంత ఆసుపత్రిలో గడిపి వ్యాధి సోకిన బాలుడికి ఎటువంటి ప్రమాదం లేదని నిర్ధారణ చేసుకున్న తర్వాతే ఇంటికి వెళ్లారు. రోగి పట్ల ఆమె తీసుకున్న శ్రద్ధ పలువురి ప్రశంసలు అందుకుంది. బాబు జగజీవన్ రామ్ కాలనీకి చెందిన అబ్దుల్ వహీద్ గత రెండు రోజుల నుంచి అతిసారా వ్యాధి లక్షణాలతో ఇబ్బందిపడుతున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆ బాలుడు ఆరోగ్యం నిలకడగా ఉంది. పెనుమాక గ్రామానికి చెందిన శారద అనే మహిళ కూడా అతిసార వ్యాధి లక్షణాలతో మంగళగిరి ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటుంది. ఆమె ఆరోగ్య పరిస్థితి కూడా నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు.సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి ఎయిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.

ఇంటింటా సర్వే-డాక్టర్ మానస మంజరి

బాబు జగజీవన్ రావు కాలనీలో అతిసార వ్యాధి లక్షణాలు కనిపించడంతో యూపీహెచ్‌సీ ప్రధాన వైద్యులు డాక్టర్ మానస మంజరి ఆ ప్రాంతంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. స్వయంగా ఆమె కూడా పాల్గొని ప్రజల నుంచి వివరాలు తీసుకున్నారు. ఎటువంటి ఇబ్బందిలేదని ఆమె చెప్పారు. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కోవటానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు.

డ్రైనేజీ కింద తాగునీటి పైపులు: తాడేపల్లి పట్టణంలో ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ కింద మంచినీటి పైపులైన్లు ఉన్నాయి. పైప్ లైన్ ఎప్పుడైనా లీకైతే, మంచినీటితోపాటు మురుగునీరు కూడా కలిసి కుళాయి ద్వారా ఇళ్లల్లోకి చేరే అవకాశం ఉంది. పక్కనే ఉన్న విజయవాడ నగరంలో పెద్ద ఎత్తున డయేరియా వ్యాధి సోకి అనేక మంది ఆసుపత్రి పాలయ్యారు. తాడేపల్లిలో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పట్టణప్రజలు కోరుతున్నారు.

పీ4 సర్వేపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-అమరావతి : అమరావతి మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాలులో అమరావతి మండలంలోని సచివాలయ సిబ్బందికి పీ4 సర్వేపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అమరావతి మండల పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు, అమరావతి మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.పార్వతీ, కార్యాలయ సిబ్బంది, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

శాఖాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆకుకూరలు, పాలు గుడ్డు తీసుకోవడం ద్వారా పిల్లలు గర్భిణీలు పరిపుష్టిగా ఉంటారని మండల పరిధిలోని 75 తాళ్లూరు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మాధవి అన్నారు. బలుసుపాడు గ్రామంలో పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని పెదకూరపాడు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పెద్ద హిమంబి అన్నారు. శాఖాహారం ఆరోగ్యానికి ఎంతో మేలని ఆమె అన్నారు. బుధవారం పాటిబండ్ల గ్రామం ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ పాఠశాలలో గర్భిణీ బాలింతలకు పోషక విలువల గురించి వివరించారు.

బాలా త్రిపుర సుందరమ్మ సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దసరా వేడుకలు

విశాలాంధ - కూచిపూడి :: మల్లాది బాలా త్రిపుర సుందరమ్మ వేంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ (విజయవాడ) ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాంప్రదాయ పద్ధతిలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. విష్ణు వర్ధన్-కిరణ్మయి, రాజేంద్రప్రసాద్- సుభద్ర, శ్రీనివాస్-కమల దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నవేడుకలలో భాగంగాబాలకుమారి పూజలు, సువాసిని పూజలు వేదమంత్రాల నడుమ నిర్వహిస్తున్నారు. ఇది వేడుకలు తిలకించడానికి పరిసర ప్రాంతాల నుంచి కాక ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలువురు తరలివస్తున్నారు

నేడు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - విజయవాడ: సెప్టెంబర్ నెల ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడు వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ ఆసుపత్రి వైద్యులు, ప్రాంగణ హెడ్ డాక్టర్ అనుసువా గంగూలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును ఆన్లైన్ విధానంలో జూమ్ సెషన్ ద్వారా నిపుణులు తో నిర్వహిస్తున్నామన్నారు. జూమ్ సదస్సులో పాల్గొనుటకు 4068102633 ఐడీ తో పాస్ వర్డ్ : LVPEI@2025. వ్యక్తిగతంగా, ఆన్లైన్‌లో పాల్గొనవచ్చును అన్నారు. ఈ సదస్సు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ పైన అవగాహన కలిగిస్తుందని, " నాట్ జస్ట్ ఎ హెడ్ క్ " (కేవలం తలనొప్పి కాదు) అనే అంశాన్ని ప్రచారం చేస్తుందన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ అనేది మెదడు పరిసరాలలో ఒక రకమైన ద్రవ పదార్థం అధికంగా పెరగటం వలన తలలో ఒత్తిడి పెరగటం ద్వారా సంభవించే ఒక రకమైన వ్యాధి అని, దీని వలన ప్రధానంగా తలనొప్పి రావటం మరియు దృష్టి లోపాలు సంభవించటం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి మహిళలలో అందునా బరువు,ఊబకాయం ఉన్న మహిళలో, యువతలో ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) వ్యాధికి తక్షణం చికిత్స అవసరం అని, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఉండటం వలన త్వరితంగా గుర్తించలేమన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ వ్యాధి లక్షణాలు అతి సాధారణంగా కనిపించి నప్పటికీ వాటి తీవ్రమైన మార్పులను సకాలం గుర్తించి సరియైన చికిత్స అందించటం చాల ముఖ్యమని, లేకుంటే దృష్టి లోపం తోపాటు, ఒకోసారి అంధత్వం కూడ సంభవించవచ్చునని వారు తెలిపారు. అందువలననే ఈ వ్యాధి పట్ల ప్రజలకు వృత్తిపరమైన అవగాహన పెంపొందించుటకు, రోగ నిర్ధారణ పట్ల ఆలస్యాలను నివారించుటకు మరియు ముందస్తు చికిత్సలను ప్రోత్సహించుట ద్వారా తీవ్ర పరిణామాలను తగ్గించుటకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9989130882 8099512020 ఫోన్ నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

సాయి మేధాలో విద్యుత్ అభ్యర్థులకు మాక్ టెస్ట్

విశాలాంధ్ర - విజయవాడ : రాష్ట్ర విద్యుత్ శాఖలో త్వరలో విడుదల కానున్న ఏఈఈ, జూని యర్ లైన్ మ్యాన్ నియామకాల కోసం సాయి మేధా కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అభ్యర్థులకు మాక్ టెస్ట్ నిర్వహించారు. కోచింగ్ సెంటర్ చైర్మన్ జి. రమణ సారథ్యంలో విజయవంతంగా నిర్వహించబ డుతున్న ఈ తరగతులకు బుధవారం హాజరైన అభ్యర్థులకు కో-ఆర్డినేటర్ రాజశేఖర్ శిక్షణ ఇచ్చి మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ సౌత్ ఇండియాలో విద్యుత్ శాఖలో పెద్దఎత్తున ఉద్యోగాలు సాధించిన సంస్థగా సాయి మేధా పేరు గడించిందని అన్నారు. 1994 నుంచే అభ్యర్థులకు కోచింగ్ అంది స్తున్నామని ప్రత్యేకంగా జూనియర్ లైన్ మ్యాన్, ఐటీఐ చదివిన వారికి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.. అభ్యర్థులు తమలో నమ్మకం పెంచుకో వాలని తాము అందించే మెటీరియల్, రెగ్యులర్ పరీక్షలు ప్రిపరేషన్‌లో వారికి ఎంత గానో ఉపయోగపడతాయన్నారు. ఇంగ్లీష్ రాకపోయినా, తెలుగులో అర్థమయ్యేలా బోధించడం తమ ప్రత్యేకత అన్నారు. సాయి మేధా కోచింగ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న తరగతులు ఉద్యోగ కల్పనకు సులభతరమైన శిక్షణ అందిస్తోందని అభ్యర్థులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.

వైద్యచికిత్స నిమిత్తం రూ. 3.50లక్షలు మంజూరు

విశాలాంధ్ర - గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ రూ. 3.5లక్షలు ఆర్థిక సాయం మంజూరు చేయించారు. విజయవాడ రూరల్ మండలం ప్రసాదం పాడు గ్రామానికి చెందిన బేవర కుమారికి రెండు లక్షలు, గన్నవరం మండలం చిక్కవరం గ్రామానికి చెందిన బుద్ధాల రామదాసు కు రూ. 1.5లక్షలు ఎల్‌ఓసిలను బుధవారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో రోగుల కుటుంబ సభ్యులకు యార్లగడ్డ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్ద వేసిందని యార్లగడ్డ అన్నారు.

యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర- విజయవాడ : నగర ప్రజలకు నమ్మకమైన ఇంధన సేవలను అందించే దిశగా బుధవారం పటమట సెంటర్‌లో యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ ఘనంగా ప్రారంభమైంది. సంస్థ అధినేత యలమంచిలి రాజీవ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే యలమంచిలి రవి తొలి విక్రయం జరిపి ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలి ఫిల్లింగ్ స్టేషన్ నమ్మకానికి భరోసాగా నిలుస్తుందని, ఉత్తమ నాణ్యతతో కూడిన సేవలే తమ లక్ష్యం అని హామీ ఇచ్చారు. కొలత, నాణ్యత విషయంలో రాజీ పడకుండా వినియోగ దారులకు పెట్రోల్ , డీజిల్ విక్రయుస్తామన్నారు. ప్రారంభోత్సవ వేడుకలో యలమంచిలి బసవేశ్వరరావు, కౌశిక్, తిలక్, సుంకర రవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజీవ్ యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయోస్కరం

విశాలాంధ్ర - పమిడిముక్కల : బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తాగించటమే శ్రేయోస్కరమని ఎంపిడిఓ సీతారామరాజు అన్నారు. పమిడిముక్కల పంచాయతీ కార్యాలయం లో మండల స్థాయి పౌష్టికాహారం మాసోత్సావాల కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉష మాట్లాడుతూ పిల్లలుకు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్ ఎపిఎం వెంకటేశ్వర్లు , డా ఇందు ,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

బోష్ క్రిస్పమాక్స్‌తో బీఎస్ హెచ్ ఎయిర్ ఫ్రైయర్

విశాలాంధ్ర - విజయవాడ : గృహోపకరణాలలో ప్రపంచ అగ్రగామి అయిన బీఎస్ హెచ్ హౌస్‌గెరాటే జీఎంబీహెచ్ అనుబంధ సంస్థ అయిన బీఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, పండుగ సీజన్ కోసం బాష్ క్రిస్పమాక్స్ ఎయిర్ ఫ్రైయర్‌లను ప్రారంభిస్తూ ఎయిర్ ఫ్రైయర్ విభాగంలోకి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రవేశాన్ని ఎంతో ఉత్సాహంగా ప్రకటిస్తోంది. సీరీ 2 (4 లీటర్లు) సీరీ 6 (7.2 లీటర్లు) వేరియం ట్లలో అందుబాటులో ఉన్న క్రిస్పమాక్స్ శ్రేణి భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆరోగ్యకరమైన వంటల విభాగంలోకి తన వ్యూహాత్మక విస్తరణను సూచిస్తుంది. జర్మన్ ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని భారతదేశ ఆహార సంస్కృతిపై లోతైన అవగాహనతో కలిపి, బాష్ క్రిస్పమాక్స్ రోజువారీ భోజనాలకు ఇష్టమైన వీధి చిరుతిళ్ల యొక్క సాటిలేని క్రిస్పీనెస్ మరియు రుచిని 95 శాతం వరకు తక్కువ నూనెతో అందించడానికి రూపొందించబడింది. ఇప్పుడు ఆరోగ్యకరమైన, మరింత తెలివైన పద్ధతిలో గొప్ప రుచులు, అసలైన అనుభూతులను ఆస్వాదించవచ్చు బాష్ క్రిస్పమాక్స్ ఆరోగ్య స్పృహ ఉన్న వినియోగదా రులకు ఎటువంటి ఆందోళన లేని పండుగ ఆనం దాన్ని అందించడానికి కొత్తదనాన్ని, సంప్రదా యాన్ని తేలికగా మిళితం చేస్తుంది. ముంబై లోని క్రిస్పీ ఉల్లిపాయ పకోడీల నుండి రాజస్థాన్‌లోని ఫ్లేకీ ప్యాజ్ కచోరీల వరకు తమిళనాడులోని క్రంచీ మురుక్కు పరుప్పు వడ, ఉత్తర భారత దేశపు ప్రియమైన ఆలూ టిక్కీ, సమోసాల వరకు, క్రిస్పమాక్స్ ప్రతి బైట్ లోనూ బయట పూర్తిగా క్రిస్పీగా, లోపల మృదువుగా నిజమైన రుచితో ఆశ్చర్యపోయేలా చేస్తుంది. నిజానికి బాష్ ఎయిర్ ఫ్రైయర్స్‌ను ప్రత్యేకంగా నిలిపేది ఏమిటంటే, భారతీయ వంట అలవాట్లు, ఆహార ప్రాధాన్యతలపై దాని లోతైన పరిశోధన. వేయించిన ఆహారాలు బలమైన సాంస్కృతిక, భావో ద్వేగ సంబంధాన్ని కలిగి ఉన్నప్పటికీ, ఆరోగ్య సమస్యలు తరచుగా వినియోగదారులను ఆనందం, ఆరోగ్యం మధ్య నలిగిపోయేలా చేస్తాయి. వేడి గాలిని సమానంగా ప్రసారం చేసే ఆప్టిమైజ్ చేసిన ఎయి ర్ఫ్లో సిస్టమ్‌తో క్రిస్పీనెస్ను పునర్నిర్వచించడం ద్వారా బాష్ దీనిని పరిష్కరించింది, ఆహారం క్రంచీనెస్‌ని నిలుపుకుంటూ అన్నీ 95శాతం వరకు తక్కువ నూనెతో సమానంగా ఉడికేలా నిర్ధారిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి సైఫ్ ఖాన్ చెప్పారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర - పెడన : పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా పర్యవేక్షణలో శ్రీదేవి శరన్నవ రాత్ర దసరా మహోత్సవములు అంగరంగ వైభవంగా జరు గుతున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సామూహిక కుంకుమ పూజ కార్యక్రమంలో 100 మంది మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పెడన పట్టణ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ వాసవి మాతను దర్శించుకున్న భక్తులకు డా. కొల్లూరి సత్య నారాయణ మంజులత తుమ్మలపల్లి నాగమల్లేశ్వరరావు వీర వాణి తుమ్మలపల్లి వంశి వర్ధన్ ప్రేమాన్విత కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేసు శ్రీనివాస్, కొల్లిపర నరసింహారావు, ముత్యాలరావు ఉత్సవాల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణగుప్తా,జల్లూరి సత్యనారాయణ, బోదినపల్లి శ్యాంప్రసాద్, భవిరిశెట్టి. నాగేశ్వరరావు, తమ్మన లక్ష్మి తాయారు,కొమ్మూరి విజయదుర్గ పాల్గొన్నారు.

ప్రభుత్వం స్కాలర్ షిప్‌లు విడుదల చేసి అదుకోవాలి

విశాలాంధ్ర - విజయవాడ (గాంధీనగర్) : ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో గతంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రవేశపెట్టిన విదేశీ విద్య పేరుతో విదేశాల్లో చదువుతున్న మా పిల్లల భవిష్యత్తును కాపాడాలని,తక్షణమే ప్రభుత్వం స్కాలర్ షిప్‌లు విడుదల చేసి అదుకొవాలని కూటమి ప్రభుత్వానికి బాధిత విదేశీ విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బాధిత తల్లిదండ్రులు అయిన సిర్ల ప్రభాకర్ రావు, నందలం జ్యోతి మాట్లాడుతూ నాటి టిడిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో తమ పిల్లలను ఎంబిబిఎస్, ఎంఎస్ కోర్సులను చదవటం కోసం విదేశాలకు పంపించామన్నారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిలిపివేసిందన్నారు. మళ్లీ తెలుగు దేశ ప్రభుత్వం వస్తుందని మా ఆర్థిక ఇబ్బందులు తొలగిపోతాయని ఆశించాం కానీ మాకు నిరాశ మిగిలింది అన్నారు .గతంలో నారా లోకేష్‌ని కలిసినప్పుడు మన ప్రభుత్వం వచ్చిన వెంటనే స్కాలర్ షిప్‌లు విడుదల చేస్తామని హమి ఇచ్చారు. రోజులు గడుస్తున్న ఇంతవరకు మాకు ఎలాంటి న్యాయం జరగలేదని దీంతో విదేశాలలో చదువుకుంటున్న మా పిల్లలు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాం, మరి కొంతమంది స్వదే శానికి తిరిగి వచ్చారు అక్కడ కాలేజీ యాజమాన్యాలు ఫీజులు చెల్లించమని పిల్లల్ని ఇబ్బందులకి గురి చేస్తున్నారు. విద్యార్థుల జీవితాలు విద్యాపరంగా నాశనం అయిపోతున్నారు. కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం విదేశాలలో చదువుకుంటున్న విద్యార్థుల, వారి తల్లిదండ్రుల ఇబ్బందులను గుర్తించి మా పిల్లల భవిష్యత్తును కాపాడండి.ఆర్థికంగా మానసి కంగా మా తల్లిదండ్రుల బ్రతుకులు చితికి పోతున్నాయి అన్నారు. ఎన్టీఆర్ విద్యాధరణ, అంబే ద్కర్ విదేశీ విద్యస్కాలర్ షిప్పులను వెంటనే విడు దల చేయాలని కోరారు.ఈ సమావేశంలో బాధిత తల్లిదండ్రులు తమనం పల్లి రాజు, చింతమాకు రెడ్డప్ప, గుం డ్లూరు ధనశేఖర్, ఉండ్రు రాజు,కాణిపాకం రామ్మూరి పాల్గొన్నారు.

అంతర్జాతీయ పరిశోధనలలో కెఎల్‌యుకు పెరుగుతున్న భాగస్వామ్యం

విశాలాంధ్ర - విజయవాడ : ప్రపంచ ప్రఖ్యాత అమెరికా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ, ఎల్సెవియర్ డేటాబేస్ లు విడుదల చేసిన ప్రపంచ అగ్రశ్రేణి 2 శాతం శాస్త్రవేత్తల జాబితా లో ఆంధ్రప్రదేశ్ లోని కెఎల్ యూనివర్సిటీ మరోసారి ప్రతిభ చాటుతోందని వైఎస్ ఛాన్సలర్ జి పార్థసారధి వర్మ అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో 20 మంది కెఎల్ యూనివర్సిటీ అధ్యాపకులు చోటు దక్కించుకోవడం విశేషమన్నారు. భారతదేశంలోని ప్రముఖ ఉన్నత విద్యా సంస్థలలో ఒకటైన కె ఎల్ యూనివర్సిటీ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందిన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం, ఎల్సెవియర్ డేటాబేస్ లు ప్రకటించిన జాబితా ప్రకారం వర్సిటీలోని అధ్యాపక బృందంలో ఇరవై మంది ప్రపంచంలోని టాప్ 2 శాతం శాస్త్రవేత్తలుగా గుర్తింపు పొందారని ప్రకటించడానికి గర్వంగా ఉందని తెలిపారు. గత 44 ఏళ్లుగా ఉన్నత విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న కెఎల్ యూనివర్సిటీకి అంతర్జాతీయ స్థాయి పరిశోధనలలో భాగస్వామ్యం నానాటికీ పెరుగుతుందన్నారు. తమ అధ్యాపకుల శ్రమ, కృషి, పరిశోధనల పట్ల ఉన్న నిబద్ధత వల్లే ఈ గౌరవం తమ వర్సిటీకి లభించిందన్నారు. కెరీర్‌లో ఉత్తమ ర్యాంకింగ్‌ను సాధించినందుకు డాక్టర్. బి టి పి మాధవ్, డాక్టర్ సంతోష్ కుమార్, డాక్టర్ ఎం నాగేశ్వరరావు, డాక్టర్ రాగిణి సింగ్, డాక్టర్ గంధర్వ సైన్, డాక్టర్ ఎం. జానకి రామయ్యను ప్రశంసించారు.

అమ్రిత సాయిలో దసరా సంబరాలు

విశాలాంధ్ర - కంచికచర్ల : కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో దసరా సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ కె. రామ మోహన రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్. శశిధర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సెక్రటరీ రామ మోహన రావు మాట్లాడుతూ దసరా అంటే చెడుపై మంచి సాధించిన విజయంగా, దుష్ట శిక్షణ జరిగి అందరు ఆనందంగా ఉండే రోజని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యమ్. శశిధర్ మాట్లాడుతూ విజయ దశమి రోజున ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా విజయం సిద్దిస్తుందని తెలియ చేసారు. ఈ సందర్భంగా స్టూడెంట్ యాక్టివిటీ క్లబ్స్ ఆధ్వర్యములో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విజయ దశమి పండుగ ఆవశ్యకతను ప్రతిబింబించేలా విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, కోలాటం వంటి కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం బతుకమ్మను ఏర్పాటు చేసి విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు బతుకమ్మ ఆటలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు అందచేశారు.

పెదపారుపూడిలో సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర- పెదపారుపూడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మండల అభివృద్ధి లో సహకరిస్తున్న ప్రజా ప్రతినిధులకు వివిధ శాఖల అధికారులకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. ఇదే రోజు నాలుగు సంవత్సరముల క్రితం మండల పరిషత్ లో ఎంపీటీసీలు ప్రమాణం స్వీకారం చేసిన రోజు అని గుర్తు చేశారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, అలాగే దోమల నివారణకు సంబంధిత మందులు పిచికారి చేయాలని, తాగునీటి సమస్య లేకుండా చూడాలని, వర్షాకాలం కనుక సీజన్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎంపీడీవో విమాదేవి మాట్లాడుతూ విద్య, వైద్య సక్రమంగా గ్రామీణ ప్రాంతాలలో చిన్నారులకు అందిస్తే సమాజం అభివృద్ధి లో పరుగులు తీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ డి. రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ షహనాజ్, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

భూషణ గూళ్ళలో పోషకాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని భూషణగూళ్ళ గ్రామ అంగనవాడి2 సెంటర్లో పోషకాహార మాసోత్సవాలు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ మండల శాఖ సూపర్వైజర్ జి. అరుణ కుమారి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు అంగనవాడి కేంద్రంలో ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంను తీసుకోవాలని అన్నారు. చెక్కెర, నూనె వస్తువులను తగ్గించాలని, ఆకుకూరలు, మునగాకు ఎక్కువగా తీసుకోవడం వలన రక్తహీనత కు గురి కాకుం డా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో జాబ్ మేళా విజయవంతం

విశాలాంధ్ర - తుళ్లూరు : సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ సౌజన్యంతో తుళ్లూరులోని సీఆర్‌డీఏ స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో మొక్సి ఐటీ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, పేటీఎం, ప్రీమియర్ ఎనర్జీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్‌బీజ కార్ప్, ఎల్ఎంఎస్ కార్పొరేట్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు పాల్గొన్నాయి. మొత్తం 450కి పైగా ఉద్యోగాలను భర్తీ చేసేందుకు అవకాశాలు కల్పించగా, 247 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 102 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీల హెచ్ఆర్ విభాగ ప్రతినిధుల సమక్షంలో సీఆర్‌డీఏ సామాజిక సంక్షేమ విభాగ డీసీడీఓ బొర్రా శ్రీనివాసరావు ఆఫర్ లెటర్లు అందజేశారు. కార్యక్రమాన్ని ఏపీ ఎస్ఎస్ డీసీ ప్లేస్‌మెంట్ అధికారి అరుణ కుమారి, సీఆర్‌డీఏ సీనియర్ లైవ్లీహుడ్ ఆఫీసర్ శంకర్, జూనియర్ లైవ్లీహుడ్ స్పెషలిస్టులు క్రాంతికుమార్, నరసింహం, వెంకటేశ్వర్లు పర్యవేక్షించారు. అభ్యర్థుల సౌకర్యార్థం ప్రత్యేక సిబ్బందిని నియమించి రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ ప్రక్రియలను సజావుగా నిర్వహించారు. ఈ మేళా ద్వారా రాజధాని యువతకు కొత్త అవకాశాలు లభించగా, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని జాబ్ మేళాలను నిర్వహించాలన్న సంకల్పాన్ని నిర్వాహకులు తెలిపారు.

నవంబర్ 26 నుంచి 28 వరకు

9వ అంతర్జాతీయ యూనిఫాం మానుఫ్యాక్చరర్స్ ఫెయిర్ 2025

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): సోలాపూర్ గార్మెంట్ మానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్, మహారాష్ట్ర ప్రభుత్వ టెక్స్‌టైల్స్ శాఖ సహకారంతో, 9వ అంతర్జాతీయ యూనిఫాం మానుఫ్యాక్చరర్స్ ఫెయిర్ 2025ను గర్వంగా ప్రకటిస్తోంది. ఇది నవంబర్ 26-28 వరకు, ముంబైలోని గోరెగావ్ నెస్కో ఎగ్జిబిషన్ సెంటర్ హాల్ నెం. 4లో జరగనుంది. ఈ మూడు రోజుల ఫెయిర్ 150కి పైగా జాతీయ బ్రాండ్‌లను ఒకచోట చేర్చనుంది. 30,000కు పైగా యూనిఫాం డిజైన్లు, 15,000 పైగా ఫ్యాబ్రిక్ డిజైన్లను ప్రదర్శిస్తుంది. ఇది నిజంగా తన రకంలో ఒక ప్రత్యేకమైన ప్రదర్శనగా నిలుస్తుంది. ఈ కార్యక్రమం గ్లోబల్ యూనిఫామ్ పరిశ్రమకు అతిపెద్ద సోర్సింగ్ హబ్‌గా పనిచేస్తుందని అంచనా .

సీజనల్ హాస్టల్ ప్రారంభం

విశాలాంధ్ర-పెదన : పెదన పట్టణంలో 8వ వార్డు జోగానందరావు కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎంపిపిఎస్) ప్రాంగణంలో సీజనల్ హాస్టల్ సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల కోసం ప్రాజెక్ట్ వర్క్ లేదా శిక్షణ కోసం వచ్చిన విద్యార్థులు ఈరోజు ఏర్పాటు చేసిన సదరు తాత్కాలిక హాస్టల్లో సేవలు ఉపయోగించుకోవాల్సిందిగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 9 వార్డ్ కౌన్సిలర్ గరికి ముక్కు చంద్రబాబు , హాస్టల్ కోఆర్డినేటర్ బి.రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ ఎస్ఎంసి చైర్మన్ కె నాగశ్యామల తదితరులు పాల్గొన్నారు

సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

విశాలాంధ్ర - తెనాలి : సాయి మంగా వెల్ఫేర్ సొసైటి ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని తాహసీల్దార్ కెవి గోపాలకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక రామలింగేశ్వర పేటలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో దసరా పండుగ సందర్భంగా సాయి మంగా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 400 మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెనాలి తాహసీల్దార్ కె.వి. గోపాలకృష్ణ, బిసి సంక్షేమ సంఘం, తెనాలి నియోజకవర్గం అధ్యక్షుడు జొన్నాదుల వెంకటేశ్వర రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాహసీల్దారు మాట్లాడుతూ, ఈ వెల్ఫేర్ సొసైటీ భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కంకిపాటి రమేష్ కుమార్, బి.సుధాకర్, ఐజెయు సభ్యుడు ఓటుకోలు మార్కొండేయులు, బొమ్ము రామకృష్ణారెడ్డి, కాకుమాను ఉమాశంకర్, అవధానుల సత్యదేవ్, పూర్ణ, హైకోర్టు న్యాయవాది వింజమూరి ప్రసాద్, రఘునాథ్, సిప్లా సాయి, నాయకులు కృష్ణ, చంద్రమోహన్, సునీల్, శంకర్ పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి హత్య

విశాలాంధ్ర-సత్తెనపల్లి : పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పట్టపగలు కుటుంబ కలహాల నేపథ్యంలో యువకుడు హత్యకు గురైనాడు. సత్తెనపల్లి రైల్వే స్టేషన్ రోడ్‌లో లక్ష్మీ టాకీస్ వద్ద మస్తాన్ అనే యువకుడిపై కత్తితో దాడి జరిగింది. కుటుంబ కలహాల నేపథ్యంలో బావపై బావమరిది దాడి చేసాడు. లక్ష్మి టాకీస్ సెంటర్ వద్ద గల చిత్రలహరి టీ స్టాల్‌లో ఘటన జరుగగా కత్తి పోట్లకు గురైన వ్యక్తిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రిలో మృతుడు షేక్ మస్తాన్ బాషా(33) భౌతికకాయాన్ని ఉంచారు. మృతుని బావ మరిది షేక్ కరీం కొబ్బరి బోండాల కత్తితో నరికి అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయారు. పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెదకూరపాడులో 'పొలం పిలుస్తుంది'

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలం కేంద్రమైన పెదకూరపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ పత్తి పంట పొలాలను సిబ్బందితో పరిశీలించారు. ప్రతిలో పోషక లోప నివారణకు గాను 19:19:19(నీటిలో కరుగు) ఎకరాకు 1కిలో గ్రాము, బోరాన్ 200-300 గ్రాములు చొప్పున పై పాటుగా పైరుపై పిచికారీ చేసుకోవాలని సూచించారు. గులాబీ రంగు పురుగు ఉనికి, ఉధృతి అంచనా వేయుటకు ఎకరాకు 4 చొప్పున పంటకంటే 1 అడుగు ఎత్తులో అమర్చుకోవాలని సూచించారు.

పైడాడ శ్రీనివాసరావుకు అభినందనలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): రాష్ట్ర వైసీపీ మున్సిపల్ ఎంప్లాయిస్ వింగ్ సెక్రెటరీగా నియమితులైన పైడాడ శ్రీనివాసరావుకు పలువురు అభినందించారు. బుధవారం మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావును ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన మాజీ ముఖ్యమంత్రి జగన్, మాజీ మంత్రి వెలంపల్లికి ధన్య వాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేయాలని సూచించారు. అలాగే పడాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలతో అన్ని విధాలుగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. రాష్ట్రంలోని మున్సిపల్ ఎంప్లాయిస్ వింగ్ బలోపేతం చేయడం కోసం అహర్నిశలు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గౌలగాని శ్రీనివాసరావు, క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఇన్‌ఛార్జ్ బత్తుల పాండు, కృష్ణా జిల్లా పార్టీ అధికార ప్రతినిధి రామరాజు హరీష్, సరగడ శంకర్‌రెడ్డి, వెన్నం రజనీ, కేసరి కృష్ణారెడ్డి, ఏనుగుల సునీల్ పాల్గొన్నారు.

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎంప్లాయిస్ వింగ్ సెక్రెటరీగా నియమించబడ్డ పైడాడ శ్రీనివాసరావు ఈరోజు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రివర్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ రావు గారిని కలిసి తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి మరియు వెల్లంపల్లి శ్రీనివాస్ రావు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్లంపల్లి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయవలసిందిగా చెప్పారు 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం తో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి బహుమానంగా అందించాలని అన్నారు ఈ సందర్భంగా తనకు ఈ బాధ్యతలు అమ్మ కొంత అప్పగించినందుకు తను అన్ని విధాలుగా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని రాష్ట్రంలో మున్సిపల్ ఎంప్లాయిస్ వింగ్ బలోపేతం కోసం అహర్నిశలు పాటుపడతానని అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి గౌలగాని శ్రీనివాసరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం ఇంచార్జ్ బత్తుల పాండు కృష్ణాజిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి రామరాజు హరీష్ 45వ డివిజన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరగడ శంకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెన్నం రజిని కేసరి కృష్ణారెడ్డి ఏనుగుల సునీల్ షేక్ యూనిస్ బై పిల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో జాతీయ సేవ పథకం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - గుంటూరు సిటీ: ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం), గుంటూరులో జాతీయ సేవా పథకం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు, వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ రిజిస్ట్రేషన్ డ్రైవ్ కార్యక్రమాలు బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాలలో జరిగాయి. ఈ సందర్భముగా కళాశాల ప్రిన్సిపాల్ డా.వి.ఆర్ జ్యోత్స్నకుమారి సమాజసేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల బాధ్యతను కొనియాడారు. మేరా యువ భారత్ గుంటూరు జిల్లా ఉప సంచా లకులు కిరణ్మయి దేవి రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీ మొదలైన కేంద్ర ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ప్రతిష్టాత్మకంగా మైభారత్ పోర్టల్ ద్వారా నిర్వహిస్తున్న యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ పోటీలలో గుంటూరు జిల్లాలో దాదాపుగా 2000 మందికి పైగా యువత నమోదు చేసుకొన్నారని, 2దశలలో జరిగే ఈ పోటీలో నెగ్గిన విజేతలకు ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనే ప్రత్యేక కార్యక్రమంలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే సువర్ణ అవకాశాన్ని అక్టోబరు 15వ తేదీ లోపు మై భారత్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకుని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భముగా పెద్ద ఎత్తున విద్యార్థినులు మై భారత్ పోర్టల్ లో యంగ్ లీడర్స్ డైలాగ్ క్విజ్ లో రిజిస్ట్రేషన్స్ నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం అధికారులు ఎం.సంతోష్ కుమారి, ధాత్రి కుమారి, సుబ్బర త్నమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రతిభ కనపర చిన విద్యార్థినులలకు బహుమతి ప్రధానం చేశారు.

మరుగుదొడ్లపై అవగాహన

విశాలాంధ్ర - విజయవాడ కార్పొరేషన్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు స్వచ్ఛోత్సవ్-స్వచ్ఛత హి సేవలో భాగంగా నగరంలోని ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఇళ్లలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ బుధవారం వీఎంసి అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను పరిశుభ్రపరుస్తూ ప్రజలు కూడా ప్రతి ఒక్కరూ తమ తమ ఇళ్లల్లో ప్రతిరోజు మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కలిగించాలని ప్రచారం నిర్వహించారు.

అరటికాయలతో అమ్మవారికి అలంకరణ

విశాలాంధ్ర - వినుకొండ : వినుకొండ బోసు బొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రుల సందర్భంగా బుధవారం ఆలయంలోని మూలవిరాట్ అమ్మవారికి సహజ సిద్ధమైన అరటి పళ్ళతో అలంకరించారు. కళ్యాణ మండపం నందు ప్రత్యేక అలంకారం శ్రీ రాజరాజేశ్వరి కొలువు తీర్చారు. బాలికలచే ప్రత్యేక భరతనాట్యం , కళ్యాణ మండపం ఆవరణలో 350 మంది మహిళల కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కమిటీ వారు మాట్లాడుతూ. ఈనెల 22వ తారీకు నుండి వచ్చే నెల రెండో తారీకు వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు నిర్ణయించారు. ఈ ఉత్సవాలకు పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటారని వారు తెలిపారు. పది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమం నందు ప్రతిరోజు కుంకుమ పూజలు, చండీ హెూమాలు, వివిధ సాంస్కృతి కార్యక్రమాలు, పండగ నాడు సెమీ పూజా కార్యక్రమం అత్యంత వైభవ పేతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు జొన్నలగడ్డ బాబ్జి, గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్, రెడ్డి నగేష్ బాబు, కోశాధికారి పెండ్యాల సురేష్, కొల్లిపర వెంకట నాగేశ్వరరావు, సదావర్తి సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అన్నపూర్ణదేవి అలంకారంలో భ్రమరాంబదేవి అమ్మవారు

విశాలాంధ్ర-పెదకాకాని : పెదకాకాని మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా ఉత్సవాలలో భాగంగా బుధ వారం భ్రమరాంబదేవి అమ్మవారు అన్నపూర్ణదేవి అలం కారంలో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యా సపూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షిణ, తీర్థప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమిషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాలలో భక్తులు రుద్ర, చండీ హోమాలు జరిపించుకున్నారు. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం సాయంత్రం 5.30 గంటల నుంచి కె.రాజేంద్ర, గుంటూరు వారిచే సంగీతకచేరి, సంకల్ప నాట్య కళాక్షేత్రం, హైదరాబాదు వారిచే కూచిపూడి నృత్యం, శ్రీ గోరంట్ల సింగరకొండయ్య, మద్దిరాల వారిచే రుద్రవీరభద్ర విజయం(దక్షయజ్ఞం) పూర్తి నాటకం భక్తులను రంజింపజేశాయి.

సంస్కృతిని కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉంది : బాలకోటయ్య

విశాలాంధ్ర - విజయవాడ : కొండ మీద ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారు, కొండ కింద ఉన్న కృష్ణమ్మ చరితలే విజయవాడ చరిత్ర అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన విజయవాడ ఉత్సవ్ మూడో రోజు తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అన్నట్లు పుట్టి పెరిగిన నేలను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. కృష్ణా జిల్లా చరిత్ర ఘనమైన చరిత్ర అని, మహాత్మా గాంధీ విజయవాడ వచ్చారని, స్వరాజ్య మైదాన్, గాంధీ రోడ్డు ఆయన స్మృతి చిహ్నంగా వచ్చిన పేరులని తెలిపారు. ఎన్టీఆర్, ఎఎన్నార్, ఘంటసాల, బాలమురళి కృష్ణ , విశ్వనాథ సత్యనారాయణ ఈ ప్రాంతం వాసులే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాటక రంగ అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, దుర్గ గుడి ధర్మ కర్తల మండలి మాజీ మెంబర్ గూడపాటి పద్మ శేఖర్, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

విఐపి దర్శన వేళల్లో మార్పులు

- కేటాయించిన సమయాల్లో వీఐపి దర్శనాలు..
- మూడోరోజు సాయంత్రానికి రూ.31 లక్షల ఆదాయం
- దుర్గగుడి ఈవో శీనా నాయక్ వెల్లడి

విశాలాంధ్ర - విజయవాడ : అమ్మవారిని దర్శించుకునేందుకు దేవస్థానానికి విచ్చేయుచున్న వివిఐపీలు, వీఐపీలు వారికి కేటాయిం చినసమయాల్లోనే అమ్మవారిని దర్శించుకో వాలని దుర్గగుడి ఈవో శీనానాయక్ విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన కార్యక్రమాలపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి రోజు ఉదయం 7 నుండి 9 వరకు, సాయంత్రం 3 నుండి 5 వరకు ప్రోటోకాల్ దర్శనం ఉండగా,

సెప్టెంబర్ 25 గురువారం నుండి ఉదయం 5 గంటల నుండి 6 గంటల వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 4 గంటల వరకు, సాయంత్రం 8 గంటల నుండి 9 గంటల వరకు ప్రోటోకాల్ పరిధి లోకి వచ్చే ప్రజా ప్రతి నిధులు, అధికారులు, వివిధ వ్యవస్థలకు చెందిన వారికి శ్రీ కనక దుర్గ అమ్మ వారి దర్శనం ఉంటుందని పేర్కొన్నారు. ఆయా సమయాల్లో వచ్చిన వారికి ఆలయ మర్యాదల తో దర్శన ఏర్పాట్లు చేస్తామని చేస్తామనితెలిపారు. ఇతర సమయాల్లో వచ్చే విఐపి లకు ఆలయ మర్యాదలతో దర్శన ఏర్పాట్లు చేయడం సాధ్యం కాదన్నారు. సామాన్య భక్తులకు అసౌకర్యం కలగకుండా వీఐపీలు సహకరించాలని కోరారు. దసరా మహెూత్సవాలు వైభవంగా సాగుతున్నా యని, మూడవ రోజు 58,087మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్లు చెప్పారు. రాత్రి గం. 11 వరకు అమ్మవారినీ దర్శించుకునే అవకాశం ఉన్నం దున ఈ సంఖ్య మరింత పెరగవచ్చుని తెలిపారు. చిన్నారులు తప్పిపోకుండా 5,592ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 22,506 మందికి అన్న ప్రసాదం అందించామన్నారు. దసరా ఉత్సవాలలో మూడవ రోజు సాయంత్ర సమయానికి పలు రకాల సేవలు, దర్శన టికెట్ల విక్రయ రూపేణా రూ. 31లక్షల 8 వేల 635 రూపాయల ఆదాయం వచ్చిందని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అత్యుత్తమ ర్యాంకులు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ సంవత్సరం డిగ్రీ పూర్తి చేసుకొన్న విద్యార్థులు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు నిర్వహించిన ఏపిపిజిసిఈటి - 2025 లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి వివిద విశ్వ విద్యాలయాలలో ప్రవేశాలు పొందారు. ఆంధ్రా యూనివర్సిటీ లో ఇద్దరు , శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 14 మంది , యోగి వేమన విశ్వవిద్యాలయం లో ముగ్గురు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో ఐదు మంది. మొత్తం 24 మంది ప్రతిష్టాత్మక మైన విశ్వవిద్యాలయాలలో ఎం.కామ్, ఎం. ఎస్సి. కెమిస్ట్రీ, ఎం.ఎస్సీ కంప్యూటర్ సైన్స్ విభాగాలలో ప్రవేశాలు సాధించారు.. ఈ సందర్భంగా బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

వృద్ధులకు అన్నదానం అభినందనీయం

విశాలాంధ్ర - చిలకలూరిపేట : యేసుతో సహవాసం గ్రూపు సభ్యురాలైన కర్రీ సంతోష లక్ష్మి ఆమె తల్లి జ్ఞాపకార్థం బుధ వారం పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆహారం, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అడ్వకేట్ మాదాసు భాను ప్రసాద్ మాట్లాడుతూ గ్రూపును నడిపిస్తున్న జాన్ వెస్లీ ని, స్థానిక పాస్టర్ ప్రసన్న బాబును, వృత్తి రీత్యా విదేశాలలో ఉన్నప్పటికిని పట్టణంలోని వృద్ధుల ఆకలిని గుర్తించి అన్నదానానికి ఆర్థిక సహకారం అందించిన సంతోష్ లక్ష్మిని అభినందించారు. సృష్టిలో ఆకలి కంటే దారిద్రం మరొకటి ఉండదు అని అటువంటి ఆకలిని తీర్చడం అభినందనీయమని భాను ప్రసాద్ అన్నారు. వృద్ధాప్యంలో ఉన్న వారిని సాయి ప్రశాంతి వృద్ధాశ్రమంలో చేర్చుకొని వృద్ధులకు అవసరమైన సౌకర్యాలను కల్పించి వారి మంచి చెడులను పట్టించుకోవడం గొప్ప విషయం అని నిర్వాహకులు అమీనా సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సొంత ఆదాయం పెంపుదలకు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-దుర్గి : గ్రామాల్లో సొంత ఆదాయం ఏవిధంగా రాబట్టలో సర్పంచులు, కార్యదర్శులు దృష్టి సారించాలని డిప్యూటీ ఎంపీడీవో రాజు సూచించారు. ఏపీ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరుల పెంపుదల (ఓఎస్ఆర్) రెండు రోజుల శిక్షణ బుధవారం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పన్నుల ద్వారా ఆదాయం, పన్నులు లేకుండా వచ్చే ఆదాయం గురించి వివరించారు. శిక్షకులు శేషగిరి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో సొంత ఆదాయ వనరులను రాజ్యాంగ నిబంధనలు, రాష్ట్ర నియమాలు అనుగుణంగా పెంపుదలకు చర్యలు తీసుకోవాలని, ఆదాయ వనరులు, ఆదాయాన్ని ఎలా అంచనా వేయాలి, స్థిరమైన వనరుల ఉత్పత్తి కోసం ప్రణాళిక, ఆదాయ మార్గాలను బలోపేతం, ఓఎస్ఆర్ను మెరుగుపర్చడానికి తీసుకోవలసిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 సర్వే విధానాన్ని గురించి నెహూనగర్ తండా సెక్రటరీ ఎన్.సైదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

జాలాదిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని జాలాది గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు శ్రీనివాస్ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయవద్దని, వైట్ బర్లీ పొగాకు సాగు చేయదలుచుకున్న రైతులు కంపెనీతో ముందుగా బై బ్యాక్ ఒప్పందం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఏ.హరిప్రసాద్, రైతుసేవ కేంద్ర సిబ్బంది అనుపమ, ఎస్కే బిలాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.